


TELANGANA SHASANA SABHA TELTEL/2016/68867

తెలంగాణ
# శాసనసభ
తెలుగు దినపత్రిక

Published from Hyderabad,Rangareddy,Nalgonda,Mahabubnagar, Khammam,

తెలంగాణ | సంపుటి : 02 | సంచిక : 123 | ఎడిటర్ : పోలగోని రాజేష్ | బుధవారం 09 అక్టోబర్ - 2024 | పేజీలు : 8 | వెల : 04/-




## సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో
# 10 నెలలు 321 కంపెనీలు
## రూ.7,108 కోట్ల పెట్టుబడులు

- 25,277 మందికి ఉద్యోగావకాశాలు!!
- రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టే సంస్థలకు వివిధ ప్రాంతాల్లో 566.53 ఎకరాల కేటాయింపు
- తద్వారా ప్రత్యక్షంగా 25,277 మందికి ఉద్యోగావకాశాలు
- గత పది నెలల పురోగతిపై నివేదికను వెల్లడించిన టీజీఐఐసీ

**శాసనసభ / హైదరాబాద్ :** సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో నూతన ప్రభుత్వం ఏర్పడిన పది నెలల్లో తెలంగాణ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ (టీజీఐఐసీ) ఆధ్వర్యంలో 321 కంపెనీలు రాష్ట్రంలో రూ.7,108 కోట్లను పెట్టుబడులుగా పెట్టేందుకు ముందుకొచ్చినట్లు టీజీఐఐసీ వైస్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ విష్ణువర్ధన్‌రెడ్డి వెల్లడించారు. ప్రత్యక్షంగా 25,277 మంది తెలంగాణ యువతకు ఈ కంపెనీల ద్వారా ఉద్యోగావకాలు లభిస్తాయని ఇప్పటివరకు అంచనా వేస్తున్నట్టు తెలిపారు. రాష్ట్రంలోని ఆయా కంపెనీ స్థాపన కోసం టీజీఐఐసీ వివిధ ప్రాంతాల్లో 566.53 ఎకరాల భూమిని కేటాయించినట్లు చెప్పారు.

మిగతా »»4లో

## రెండు రాష్ట్రాల ఎన్నికల
### ఫలితాలపై ప్రధాని మోదీ స్పందన



- ముగిసిన హర్యానా, జమ్మూ కశ్మీర్ ఎన్నికల ఓట్ల లెక్కింపు
- హర్యానాలో బీజేపీ... జమ్మూ కశ్మీర్ లో ఎన్సీ-కాంగ్రెస్ కూటమి విజయం
- బీజేపీ శ్రేణులను అభినందించిన మోదీ

మిగతా »»3లో

## ఢిల్లీ పర్యటన
### వివరాలు వెల్లడించిన సీఎం చంద్రబాబు



- ముగిసిన చంద్రబాబు ఢిల్లీ పర్యటన
- రెండ్రోజుల పాటు సాగిన పర్యటన
- ప్రధాని మోదీతో పాటు పలువురు కేంద్రమంత్రులతో చంద్రబాబు భేటీ

### తెలంగాణలో ఎస్సీ వర్గీకరణ కోసం
## జ్యుడిషియల్ కమిషన్

- ఇవాళ సమావేశమైన తెలంగాణ క్యాబినెట్ సబ్ కమిటీ
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన సమావేశం
- ఏక సభ్య కమిషన్ ఏర్పాటుకు ప్రభుత్వానికి సిఫారసు చేయాలని నిర్ణయం



## హర్యానా, జమ్మూకశ్మీర్ ఎన్నికల
## ఫలితాలపై స్పందించిన కేటీఆర్

- 2029లో బీజేపీ, కాంగ్రెస్ మేజిక్ ఫిగర్‌కు దూరంగా ఆగిపోతాయని జోస్యం
- తదుపరి కేంద్ర ప్రభుత్వంలో ప్రాంతీయ పార్టీలే కీలకమవుతాయని వెల్లడి
- హర్యానా ప్రజలు కాంగ్రెస్ అబద్ధపు హామీలను విశ్వసించలేదన్న కేటీఆర్



### ఒక భారీ ప్రకటన రానుంది...
## సిద్ధంగా ఉండండి

- మంత్రి లోకేశ్ తో టాటా సన్స్ ఛైర్మన్ నటరాజన్ చంద్రశేఖరన్ భేటీ
- సోషల్ మీడియాలో స్పందించిన లోకేశ్
- ఈ సమావేశం అద్భుతంగా జరిగిందని వెల్లడి



## విద్యుత్ శాఖలో ఉద్యోగాలకు త్వరలో భారీ నోటిఫికేషన్



### కశ్మీర్‌లో భాజపాకు చెంపపెట్టు..
## హరియాణాలో అనూహ్య ఫలితం



**ఢిల్లీ / శాసనసభ :** హరియాణా, జమ్మూ-కశ్మీర్ ఎన్నికల ఫలితాలపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే స్పందించారు. జమ్మూకశ్మీర్‌లో కాంగ్రెస్ - నేషనల్ కాన్ఫరెన్స్ విజయం భాజపా ప్రజా వ్యతిరేక విధానాలు, ప్రజా హక్కుల అణచివేత, ఉల్లంఘనలకు చెంపపెట్టు అన్నారు.మరోవైపు హరియాణా ఎన్నికల ఫలితాలు అనూహ్యమన్న ఆయన.. అక్కడి ప్రజా తీర్పును విశ్లేషిస్తున్నామని చెప్పారు."హరియాణా ఎన్నికల ఫలితాలు ఊహించని విధంగా ఉన్నాయి. ప్రజల తీర్పును పార్టీ విశ్లేషిస్తోంది. నియంతృత్వానికి వ్యతిరేకంగా పోరాటం సుదీర్ఘమైనది. కాబట్టి, కార్యకర్తలు నిరాశ చెందవద్దు. భాజపా ప్రజావ్యతిరేక విధానాలు, హక్కుల ఉల్లంఘనలు, రాజ్యాంగ సంస్థల దుర్వినియోగానికి చెంపపెట్టుగా జమ్మూకశ్మీర్‌లో తీర్పు వెలువడింది. మా సంకీర్ణ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తుంది. జమ్మూకశ్మీర్ వాసుల రాజ్యాంగ హక్కులను పరిరక్షించడానికి కట్టుబడి ఉంది" అని ఖర్గే పేర్కొన్నారు.

### ఎన్నికల్లో అతివిశ్వాసం పనికిరాదు:
## హర్యానాలో ఒక్క సీటూ
### రాకపోవడంపై కేజ్రీవాల్



- హర్యానా ఎన్నికల ఫలితాలు గుణపాఠమన్న కేజ్రీవాల్
- ఏ ఎన్నికలనూ తేలికగా తీసుకోవద్దన్న మాజీ సీఎం
- ప్రతి ఎన్నిక... ప్రతి సీటు కూడా ఎంతో క్లిష్టమైనదని వ్యాఖ్య



## హర్యానా,జమ్మూకశ్మీర్ ఫలితాలపై హరీశ్ రావు ఏమన్నారంటే...?

- జాతీయ పార్టీలను ప్రజలు నమ్మలేదన్న హరీశ్
- కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీల గారడీని హర్యానా ప్రజలు విశ్వసించలేదని వ్యాఖ్య
- దృష్టి మళ్లింపు రాజకీయాలను మానుకోవాలని రేవంత్ కు సూచన

మిగతా »»4లో

## అర్ధవీడుమండల ఉప,తహసిల్దారు గా పదవి బాధ్యతలు చేపట్టిన బి,ప్రసాద్ కు శుభాకాంక్షలు



**కంభం / శాసనసభ అక్టోబర్ 08 :** అర్ధవీడు మండల డిప్యూటీ తహసిల్దార్ గా నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన. బి ప్రసాద్ కి డిబిఎస్ వ్యవస్థాపక రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పులుసుగంటి శీల శు భాకాంక్షలు తెలిపారు.కంభం మండలంలో కూడా ప్రసాద్ ఆర్ ఐ గా, మరియు డిప్యూటీ తహసిల్దార్ గా పనిచేసి ప్రజలతో మంచి పేరు ప్రతిష్టలు తెచ్చుకున్నారు.విధి నిర్వహణలో క్రమశిక్షణ నైతిక విలువలు కలిగిన వారు పేదవారిని గుర్తించి చట్ట ప్రకారం వారి సమస్యల పట్ల అహర్నిశలు కృషి చేసేవారు దైవ భక్తి కలిగిన వారు కుల మతాలకు రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరితో మంచి పేరు కలిగిన వారని వారు అర్ధవీడు మండల ఉప తహసిల్దార్ గా పదవి బాధ్యతలు చేపట్టటం శుభ పరిణామం అని శీల తెలిపారు.

## గవ్వలతో పార్వతి అమ్మవారికి అలంకరణ



**పెద్దతిప్ప సముద్రం / శాసనసభ అక్టోబర్ 08 :**మండల కేంద్రం పిటియం గ్రామంలో వెలిసిన ప్రసన్న పార్వతి సమేత వీరు పాక్షేశ్వర స్వామి ఆలయంలో శివాలయం సేవకులు సనగరం పట్టాభిరామయ్య ఆధ్వర్యంలో ప్రత్యేక గవ్వలతో పార్వతి అమ్మవారికి అలంకరణ ఏర్పాటు చేశారు. మంగళవారం శివాలయంలో పార్వతి అమ్మవారికి గవ్వలతో అలంకరణతో ముస్తాబు చేశారు. ఈ సందర్భంగా పట్టణంలోని భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి హాజరై ఆకర్షణీయంగా గవ్వలతో అలంకరణ ఏర్పాటు చేసిన పార్వతి అమ్మవారిని దర్శించుకున్నారు. శివాలయానికి భక్తులు హాజరైన పార్వతి అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.అన్న ప్రసాద వితరణ సనగరం పట్టాభి రామయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినట్లు ఆకుల మల్లికార్జున. శివాలయం సేవకులు తెలిపారు.

## టిప్పర్ లారీ ఢీకొని బాలుడు మృతి పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కొరముట్ల



**ఓబులవారిపల్లి మండలం / శాసనసభ అక్టోబర్ 08 :** నిన్నటి రోజున ఓబులవారిపల్లి మండలం జెడ్ హెచ్ డి కాలనీకి చెందిన పంట శ్యామ్(5)సవంత్సరాల బాలుడు అతని తండ్రి పంట బాబురామ్ తో కలిసి ద్విచక్రవాహనంలో రాజంపేట నుండి ద్విచక్ర వాహనంలో వస్తుండగా రాజంపేట పాత బస్టాండ్ కూడలి వద్ద ప్రమాదవశాత్తు టిప్పర్ లారీ డికొని అక్కడికక్కడే బాలుడు మృతి చెందగా, మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు బాలుని స్వగ్రామానికి వెళ్లి బాలుని కుటుంబాన్ని పరామర్శించారు. ఎంపిటిసి గోగడ దుర్గాప్రసాద్, బి ఆర్ ప్రేమ్, ఆళ్ళ నరసింహులు, దంతోటి నాగార్జున లు కొరముట్లతో పాటు ఉన్నారు.

## రేపు దువ్వూరులో మండల సర్వసభ్య సమావేశం హాజరుకానున్న ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ - ఎంపీడీవో రామకృష్ణయ్య



**దువ్వూరు / శాసనసభ అక్టోబర్ 08 :** మండల కేంద్రంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయ సభా భవనంలో గురువారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో సి. రామకృష్ణయ్య తెలిపారు. గురువారం మధ్యాహ్నం 2:30 గంటలకు జరగనున్న ఈ సమావేశానికి ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ హాజరుకానున్నట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా అన్ని శాఖల మండల స్థాయి అధికారులు తమ ప్రగతి నివేదికలతో హాజరుకావాలని తెలియజేశారు.మరియు ప్రజాప్రతినిధులు అందరూ హాజరు కావాలని తెలిపారు.

## మండలంలో భూ తగాదాలను రెవిన్యూ అధికారులు పరిష్కరించాలి - బి.మఠం ఎంపీపీ వీరనారాయణరెడ్డి...



**బ్రహ్మంగారిమఠం / శాసనసభ అక్టోబర్ 08 :** బ్రహ్మంగారిమఠం మండలంలో భూ తగాదాలు అధికంగా ఉన్నాయని వాటిని రెవెన్యూ అధికారులు పరిష్కరించి భూ తగాదాలు లేకుండా చూడాలని బి.మఠం ఎంపీపీ వీరనారాయణరెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రమైన బ్రహ్మంగారి మఠంలోని ఎంపీడీవో కార్యాలయం నందు మంగళవారం సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశం ఎంపీపీ వీరనారాయణరెడ్డి అధ్యక్షతన జరిగింది.సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలో భూ సమస్యలు అధికంగా ఉన్నాయని వాటిని రెవెన్యూ అధికారులు జాగ్రత్తగా పరిశీలించి పరిష్కరించాలని ఆయన కోరారు. పంచాయతీరాజ్ డిఇ మధు మాట్లాడుతూ రేకులకుంట, జౌకుపల్లె,మల్లేపల్లి గ్రామాలలో సిసి రోడ్లు మంజూరయ్యాయని తెలియజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జెడ్పిటిసి రామగోవిందరెడ్డి, ఎమ్మార్వో, ఎంపీడీవో, పలుగురాళ్లపల్లె మెడికల్ ఆఫీసర్ మరియు వివిధ శాఖల అధికారులు,ఎంపీటీసీలు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## హామీలు అమలుచేసే సత్తా బిజెపికే ఉంది ఎంపీ ఈటల రాజేందర్



**సికింద్రాబాద్/కంటోన్మెంట్ / శాసనసభ అక్టోబర్ 08 :** హర్యానాలో బీజేపీ విజయం పట్ల హర్షం వ్యక్తం చేసిన మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు అలవికాని హామీలు ఇస్తుందని,హిమాచల్ ప్రదేశ్,కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లో తేలిపోయింది.హామీలు ఇవ్వడమే తప్ప వాటిని నెరవర్చకుండా ప్రజలని మోసం చేయడం కాంగ్రెస్ నైజం,ఎన్ని అడ్డదారులు తొక్కైన అధికారంలోకి రావాలనే ప్రయత్నం హర్యానా ఎన్నికల్లో పారలేదు. జీతాలు కూడా చెల్లించలేని స్థితికి హిమాచల్ ప్రదేశ్ చేరింది,బీజేపీ పని అయిపోయిందని కాంగ్రెస్ చేస్తున్న అబదపు ప్రచారాన్ని ప్రజలు తిరస్కరించారు.బిజెపి వస్తే రిజర్వేషన్లు పోతాయని అబద్ధపు ప్రచారం చేశారు.కాంగ్రెస్ చేస్తుంది విష ప్రచారం అని ప్రజలు అర్థం చేసుకున్నారు.అభివృద్ధి, దేశసమగ్రత, ప్రశాంతత ఒక్క బీజేపీతోనే సాధ్యం అని దేశప్రజలు నమ్ముతున్నారు.అందుకే హర్యానాలో బీజేపీకి పట్టంగట్టారు.నరేంద్ర మోడీ వారి మీద ప్రజలకున్న అచంచల విశ్వాసానికి ఈ విజయం తార్కాణం అన్ని మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ అన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం సూచన మేరకే దరఖాస్తుల స్వీకరణ అసిస్టెంట్ ఎక్సైజ్ సూపర్డెంట్ రవి



**సిద్ధవటం / శాసనసభ అక్టోబర్ 08 :** రాష్ట్రంలో నూతన మద్యం పాలసీపై మద్యం దుకాణాలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామని ఇందులో ఎటువంటి అపోహాలు ఉండవని మంగళవారం సిద్ధవటం ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లో దరఖాస్తుదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా అసిస్టెంట్ సూపర్డెంట్ రవి మాట్లాడుతూ ఎక్సేంజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో నూతన మద్యం పాలసీపై,8 మద్యం దుకాణాలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామని మద్యం పాలసీపై రాష్ట్ర ప్రభుత్వం అమలుపరిచిన సూచనల మేరకే దరఖాస్తులు తీసుకుంటున్నామని అట్లూరు,1 ఒంటిమిట్ట 2 సిద్ధవటం 5 మద్యం దుకాణాలకు దరఖాస్తులు అందుతున్నాయని కొంతమంది సిద్ధవటంలో మద్యం దుకాణాలపై సలహాలు అడిగారని రాష్ట్ర ప్రభుత్వం అమలుపరిచిన సూచన మేరకే దరఖాస్తులు స్వీకరిస్తున్నామని మంగళవారం సాయంత్రానికి దరఖాస్తులు ఎక్కువగా పెరిగే అవకాశం ఉందని సోమవారంసాయంత్రానికి ఎక్సైజ్ పరిధిలో 23 దరఖాస్తులు వచ్చాయని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ రాజశేఖర్ మద్యం షాపుల దరఖాస్తుదారులు పాల్గొన్నారు

## కలెక్టర్ ఆదేశాలు తుంగలో తొక్కిన ఓ కార్పొరేషన్ ఉద్యోగి గ్రామపంచాయతీ అప్రూవల్ లేకుండా రేకుల షెడ్డు నిర్మాణం స్పందించిన రెవెన్యూ యంత్రాంగం



**సిద్ధవటం / శాసనసభ అక్టోబర్ 08 :** కనుములపల్లి గ్రామపంచాయతీ పొలంలో సర్వేనెంబర్ 70 /3 విస్తీర్ణం,0,70 సెంటు గల ప్రభుత్వ భూమిలో ఒక కార్పొరేషన్ ఉద్యోగి ఆక్రమించుకొని గ్రామపంచాయతీ అప్రూవల్ లేకుండా రేకుల షెడ్డు నిర్మాణం చేసి అమ్మవారి పేరిట విగ్రహాలు నిలబెట్టి ప్రభుత్వ స్థలం అన్యాక్రాంతం చేయడానికి విశ్వ ప్రయత్నాలు చేస్తున్నాడు కొంతమంది జిల్లా సర్వోన్నత అధికారికి ఫిర్యాదు చేయడంతో కలెక్టర్ ఆదేశాలతో ఆ స్థలంలో హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు అయితే జిల్లా కలెక్టర్ ఆదేశాలను తుంగలో తొక్కి బోర్డు పీకి వేయడంతో వెంటనే మండల రెవెన్యూ యంత్రాంగం మండల తాసిల్దార్ మురాషా వలీ ఆదేశాలతో మంగళవారం హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా వీఆర్వో శ్యాం బాబు మాట్లాడుతూ అధికారుల ఆదేశాలతో హెచ్చరిక బోర్డు తిరిగి అమలు చేశామని ప్రభుత్వ స్థలము అన్యాక్రాంతం చేస్తే చర్యలు తప్పవని కోర్టు పరిధిలో ఉన్న సమస్య పరిష్కారం అయ్యేంతవరకు ఈ ప్రదేశంలో ఎటువంటి కార్యక్రమాలు నిర్వహించకూడదని ఆయన అన్నారు

## దువ్వూరు అమ్మవారి శాలలో ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ప్రత్యేక పూజలు





**దువ్వూరు / శాసనసభ అక్టోబర్ 08 :** మండల కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి శాలలో మంగళవారం సాయంత్రంఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. శరన్నవరాత్రుల దసరా ఉత్సవాల వేడుక లకు ఆర్యవైశ్యుల కమిటీ పిలుపు మేరకు ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ కు ఆలయ అర్చకులుఅమ్మవారి ప్రసాదం అందజేశారు.ఈ కార్య క్రమంలోదువ్వూరు మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ బోరెడ్డి వెంకటరమణారెడ్డి, టౌన్ అధ్యక్షులు పాపినేని రాంబాబు, పుట్ట ప్రభాకర్ యాదవ్,ముస్లిం మైనారిటీ నాయకులు తాహిర్ హుస్సేన్,కారపు రెడ్డి సంజీవరెడ్డి, ఈ పూరి సత్యనారాయణ,భాస్కర్ రెడ్డి,నీలాపురానికి చెందిన ముడుమాల బాలిరెడ్డి, మారుగాని సురేష్ యాదవ్, పెంచికలపాటి వెంకటసుబ్బయ్య నాయుడు, ఆవుల వెంకట సుబ్బారెడ్డి,అందే శీను,శెట్టి నాగరాజు, ఆర్యవైశ్య కమిటీ సభ్యులు, ఇతర మండల టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## రాజుపాలెం వీఆర్ఏ పెద్దమునెయ్య అనారోగ్యంతో మృతి



వీఆర్ఏ పెద్ద మునెయ్య మృతదేహానికి నివాళులర్పిస్తున్న రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు నల్లిపోగు నాగేశం. గుర్రాల హరికృష్ణ రాయల్,

**బద్వేలు రూరల్ / శాసనసభ అక్టోబర్ 08 :** బద్వేల్ మండలం రాజుపాలెం గ్రామం. గ్రామ రెవెన్యూ సహాయకులు (వీఆర్ఏ) అయిన మద్దెల పెద్ద మునెయ్య. వయసు 59 సం,, అనారోగ్యంతో ఈరోజు తెల్లవారు జామున ఆయన స్వగృహంలో మృతి చెందారు. ఈయన కు భార్య గతంలోనే మరణించింది. ఇద్దరుకుమారులు, ముగ్గురు కుమార్తెలు కలరు. ఈయన గత 35 సంవత్సరములుగా రెవిన్యూ శాఖలో వీఆర్ఏ గా ప్రభుత్వం కు అనేక సేవలు చేశారు.గత కొంతకాలంగా అనారోగ్యంతో ఇబ్బంది పడుతూ ఈరోజు తెల్లవారు జామున మృతి చెందడం జరిగింది. సమాచారం తెలుసుకున్న బద్వేల్ మండలం రెవెన్యూ ఇన్ స్పెక్టర్ నాగేశ్వరి. విఆర్ఓ విజయ్ కుమార్. ప్రభుత్వం తరపున తనకు రావలసిన మట్టి ఖర్చులు డబ్బులు వారి కుటుంబ సభ్యులకు చెల్లించారు. ఈ కార్యక్రమంలో ఏపీ వీఆర్ఏ వెల్ఫేర్ అండ్ సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నల్లిపోగు నాగేశం. రాష్ట్ర కార్యదర్శి గుర్రాల హరికృష్ణ రాయల్. బద్వేలు మండలం అధ్యక్షులు యమ్మని ఓబులపతి. సీనియర్ నాయకులు నారాయణ. తాతినేని రామయ్య. మరియు సహచర వీఆర్ఏ లు గంగయ్య. సంపత్. రాగే గురయ్య. తదితరులు సంతాపం తెలియజేసి అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

## మద్దిరెడ్డి పల్లి గ్రామంలో తి.తి.దే ధార్మిక కార్యక్రమాలు



**బ్రహ్మంగారిమఠం / శాసనసభ అక్టోబర్ 08 :**బ్రహ్మంగారిమఠం మండలంలోని మద్దిరెడ్డి పల్లె గ్రామంలోని రామాలయం నందు నేటి నుండి నాలుగు రోజులపాటు తిరుమల తిరుపతి దేవస్థానం ధార్మిక ప్రచార పరిషత్ వారి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ధార్మిక ఉపన్యాసాలు భజనలు శుక్రవారం నాడు కుంకుమ పూజ, హరికథ నిర్వహించడం జరుగుతుందని తి.తి.దే కార్యనిర్వాహక శాఖ టి.గోపి బాబు ప్రకటనలో తెలిపారు. అందులో భాగంగా నేడు రామాయణం అనే అంశం పైన సి. వెంకట సుబ్బారెడ్డి ప్రసంగిస్తూ మానవుల ఆదర్శ జీవితాన్ని వ్యక్త ధర్మాన్ని తెలిపే కావ్యం రామాయణం అని శ్రీరామచంద్రమూర్తి చరిత్ర తెలుసుకుంటే ధర్మాన్ని తెలుసుకున్నట్లే అని వారన్నారు నేటి సమాజానికి దిశా నిర్దేశం రామాయణ కథ అని వారు పేర్కొన్నారు అనంతరం స్థానిక భక్తులు భజన కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో సోమిరెడ్డి పల్లె గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి హాట్ కామెంట్స్...




**జమ్మలమడుగు / శాసనసభ అక్టోబర్ 08 :** ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి మాట్లాడిన మాటలకు ఘాటుగా స్పందించిన ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి...నేను వేసిన బాలు వైడు బాలో, నో బాలో కాదు నేను వేసిన బాలు యార్కర్ బాలు కొడితే కొట్టాలి లేదా కాలు వీరుగుతుంది లేదా వికెట్ పడుతుందని ఆల్రెడీ నిన్న వికెట్ పడింది...నీకంటే నేను ఎక్కువగా మాట్లాడగలను కానీ సంస్కారం అడ్డు వస్తుంది...జమ్మలమడుగులో భయపెట్టి రాజ్యాంగాన్ని అమలు చేయాలని చూస్తున్నారు...బయటికి ఫ్యాషన్ లోపల ఫ్యాక్షన్ ఆలోచనతో మెలుగుతున్నారు.సంస్కారం ఉన్న ఏ వ్యక్తి అయినా కాలుతో కొడతా, అడ్డంగా నరుకుతా, మూతి పగలగొడతా అని ఎవరు మాట్లాడరు.నీ రౌడీలు, చెంచాలను చూసి నీ తాటాకు చప్పుళ్ళకు భయపడే వాడిని కాను.వైయస్ కుటుంబం పైన మాట్లాడే హక్కు నీకు లేదు దొడ్డిదారిన గెలిచిన వ్యక్తి వి నువ్వు...జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం వదిలి వెళ్లిపోయిన వ్యక్తి...బ్యాటింగ్ చేసిన భూపేష్ రెడ్డి ని పక్కకు నెట్టి అసలు బ్యాట్స్మెన్ నేనే అంటూ ముందుకొచ్చిన వ్యక్తివి నీవు అని అన్నారు

## కంభం మరియు అర్ధవీడు శ్రీ యోగి వేమన రెడ్డి సంఘ సభ్యుల సమావేశం



**కంభం / శాసనసభ అక్టోబర్ 08 :** ప్రకాశం జిల్లా,కంభం లోని కందులాపురం సెంటర్ నందు గల శ్రీ యోగి వేమన రెడ్డి సంఘంలో మంగళవారం ఉదయం 10 గంటలకు కంభం మరియు అర్ధవీడు మండలాల శ్రీ యోగి వేమన రెడ్డి సంఘ సభ్యులు సమావేశమై నూతన సంఘ సభ్యులను ఎన్నుకోవడం జరిగినది. నూతన సంఘ అధ్యక్షులు జొన్నకూటి. వెంకట రామిరెడ్డి, కార్యదర్శిగా గుడిసె. గోపాల్ రెడ్డి, కోశాధికారిగా పోతిరెడ్డి. నారాయణ రెడ్డిని ఎన్నుకున్నారు. నూతన సంఘ సభ్యులు మాట్లాడుతూ కంభం మరియు అర్ధవీడు మండలాల సభ్యులందరు సంఘ అభివృద్ధికి సహకరించవలసిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో గిద్దలూరు నియోజకవర్గ రెడ్డి సంఘం నాయకులు నరాల. ఈశ్వర్ రెడ్డి, కంభం మండల మాజీ సొసైటీ అధ్యక్షులు కొణతం. సుబ్బా రెడ్డి, రెడ్డి జ్యూలరీ షాప్ యజమాని కసిరెడ్డి. ఈశ్వర్ రెడ్డి తదితరులు మరియు సంఘ సభ్యులందరూ పాల్గొన్నారు.

## అమ్మవారికి ప్రత్యేక పూజలు - పాల్గొన్న ఎమ్మెల్యే కృష్ణారావు



**సికింద్రాబాద్/కంటోన్మెంట్ / శాసనసభ అక్టోబర్ 08 :** దేవి నవరాత్రులు సందర్భంగా కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మల్కాజ్గిరి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి,స్థానిక కార్పొరేటర్ మహేశ్వరీ శ్రీహరి తో కలసి బేగంపేట్ డివిజన్ లోని పలు అమ్మవారి దేవాలయాలను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## గ్రామీణ అభివృద్ధి ప్రధాన లక్ష్యం ఎంపీడీవో రామకృష్ణయ్య



**దువ్వూరు / శాసనసభ అక్టోబర్ 08 :**గ్రామీణాభివృద్ధి ప్రధాన లక్ష్యం అని ఎంపీడీవో రామకృష్ణయ్య అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజలకు ఏర్పడే సమస్యల పట్ల ఆయా గ్రామాల కార్యదర్శులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రతి గ్రామంలో పారిశుధ్యం పై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. అదేవిధంగా కార్యదర్శులు ప్రజలకు అందుబాటులో ఉంటూ ఉత్తమ సేవలు అందించాలన్నారు. ప్రభుత్వ పథకాల పట్ల అవగాహన కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఉపాధి హామీ పథకం వల్ల వలసలను నిర్మూలించడమే కాకుండా నిరుద్యోగ సమస్యను పరిష్కరి స్తున్నామన్నారు. గ్రామాలలో ఏవైనా సమస్యలు ఏర్పడితే వెంటనే తమ దృష్టికి తేవాలని ప్రజలను కోరారు.

## టిఫిన్ బెరెటిస్ కు ఐదుగురు సూపర్వైసర్ల నియామకం.

**వేముల, / శాసనసభ అక్టోబర్ 08 :** జిల్లాలోని టిఫిన్ బెరటిస్ కు సంబంధించిన గనులకు ఐదుగురు సూపర్వైజర్లను నియమిస్తున్నట్లు టిఫిన్ బేరైటీస్ యాజమాన్య ప్రతినిధి లింగాల. రామలింగారెడ్డి ( వేల్పుల రాము) స్టేట్మెంట్ ఇచ్చారు ప్రస్తుత పరిణామాల దృశ్య గనుల భద్రతను దృష్టిలో తీసుకొని ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు ఈ స్టేట్మెంట్ నేటి నుంచే అమల్లోకి వస్తుందని ఆయన ప్రకటించారు ప్రకటించారు.



లింగాల. రామలింగారెడ్డి ( టిఫిన్ బెరిటీస్ యాజమాన్య ప్రతినిధి)

## వాసవి అమ్మవారిని దర్శించుకున్నా మండల పరిశీలకుడు వేల్పుల రాము



**వేముల,/ శాసనసభ అక్టోబర్ 08 :**వేముల మండల కేంద్రం లో నీ వాసవి మాత అమ్మవారిశాలను నవరాత్రి సందర్భంగా వాసవి క్లబ్ సభ్యుల ఆహ్వానం మేరకు వేముల మండల పరిశీలకుడు లింగాల .రామలింగ రెడ్డి ( వేల్పుల రాము) గారు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ ప్రజలకు వాసవి అమ్మవారి అనుగ్రహం ఎల్లవేళల ఉండాలి అని కోరుకుంటూ దసరా నవరాత్రుల శు భాకాంక్షలు తెలియజేశారు.

## శ్రీ మీనాక్షి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన వాసవి మాత



**దువ్వూరు / శాసనసభ అక్టోబర్ 08 :** మండల కేంద్రంలో వెలసిన శ్రీ కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో దసరా ఉత్సవా ల్లో భాగంగా ఆరవ రోజు అమ్మవారు శ్రీ మీనాక్షి దేవి అలంకారంలోభక్తులకు దర్శన మిచ్చారు. ఈ సందర్భంగా మండల పరిధిలో ని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు ఆర్యవైశ్య కమిటీ సభ్యులు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## భవానీదేవి అలంకరణలో అమ్మవారు



**జమ్మలమడుగు / శాసనసభ అక్టోబర్ 08 :** జమ్మలమడుగు మండలంలో ప్రముఖ పుణ్య క్షేత్రమైన కన్యతీర్థము నందు వెలసిన శ్రీ బాల త్రిపుర సుందరీ దేవి ఆలయంలో దసరా ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా మంగళవారం ఆరవ రోజు అమ్మవారు భవానీదేవిగా భక్తులకు దర్శనం కల్పించారు. ముందుగా అమ్మవారికి అభిషేకాలు, కుంకుమార్చన, మంగళహారతి సమర్పించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు.

శాసనసభ
తెలుగు దినపత్రిక
బుధవారం 09 అక్టోబర్ - 2024

## ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు



**జమ్మలమడుగు / శాసనసభ అక్టోబర్ 08 :** జమ్మలమడుగు పట్టణంలోని సంజామల రోడ్డు వద్ద వెలసిన శ్రీ అభయాంజనేయ స్వామికి మంగళవారం ఆలయ పూజారి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై కోరిన కోరికలు తీర్చే శ్రీ అభయాంజనేయ స్వామిని దర్శించుకుని, కాయ కర్పూరం సమర్పించారు. స్వామివారి భక్తులందరికీ ఆలయ అర్చకులు ప్రసాదాలు పంపిణీ చేశారు.

## 'ఆ నలుగురు జమ్మలమడుగుకు రాకుంటే బాగుంటుంది'



**జమ్మలమడుగు / శాసనసభ అక్టోబర్ 08 :** జమ్మలమడుగు నగరంలోని రిపబ్లిక్ క్లబ్ ఆవరణలో సోమవారం ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మాజీ సీఎం పులివెందుల ఎమ్మెల్యే YS జగన్మోహన్ రెడ్డి, ఎంపీ YS అవినాశ్ రెడ్డి, మాజీ MLA మూలే సుధీర్ రెడ్డి, ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి ఈ నలుగురు 4 దిక్కులకు దరిద్రమని, వీరు జమ్మలమడుగుకు రాకుంటే ఈ టౌన్ బాగుపడుతుందన్నారు. వారు ఈ పట్టణానికి రాకండా ఉంటే తామే అభివృద్ధి చేసుకుంటామన్నారు.

## ఘనంగా దసరా నవరాత్రుల ఉత్సవాలు



**బద్వేలు / శాసనసభ అక్టోబర్ 08 :** అంగరంగ వైభవంగా దసరా నవరాత్రుల ఉత్సవాలను మహిమాన్విత శ్రీ సిద్ధమ్మ తల్లి ఆలయంలో మంగళవారం నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రత్యేక అలంకరణలో సిద్ధమ్మ తల్లి పేరంటాలు భక్తులకు దర్శనమిచ్చారు. మంగళవారం తెల్లవారు జాము నుంచి అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. బద్వేలు నెల్లూరు ప్రధాన రహదారిలో వెలసిన మహిమాన్విత శ్రీ సిద్ధమ్మ తల్లి ఆలయంలో నిర్వహించే దసరా ఉత్సవాల పట్ల సమీప గ్రామీణులు ఆనందోత్సాహాలను వ్యక్తం చేశారు.ఆలయ నిర్వాహకులు సోమేసల సిద్దేశ్వర ప్రసాద్, ధర్మపత్ని రాగసుధ ఆధ్వర్యంలో నవరాత్రుల కార్యక్రమాలు జరిగే విషయం తెలిసిందే. ఇందులో భాగంగా తెల్లవారుజాము నుంచి శ్రీ సిద్ధమ్మ తల్లికి ప్రత్యేక అలంకారాన్ని చేశారు. అలంకరణలో ఉన్న అమ్మవారిని పరిసర గ్రామాలకు చెందిన భక్తులు కన్నుల పండుగగా దర్శించుకున్నారు. భక్తుల కొంగుబంగారమై ఉన్న ఈ సిద్ధమ్మ తల్లికి ప్రతిరోజు అధిక శాతం భక్తులు మొక్కులు చెల్లించుకుంటూ ఉంటారు.ఈ ఏడాది దసరా ఉత్సవాలను ఆలయ నిర్వాహకులు ఘనంగా నిర్వహిస్తున్నారు.హాజరైన భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## సేంద్రీయ ఎరువులతో అధిక దిగుబడులు




**కలసపాడు / శాసనసభ అక్టోబర్ 08 :** వరిలో వచ్చు తెగుళ్లు నివారణకి రైతులు వ్యవసాయ అధికారుల సలహా మేరకు పాటించవలసిన యాజమాన్య పద్ధతులు అవలంబిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చు అని సహాయ వ్యవసాయ సంచాలకులు మురళీధర్ రెడ్డి అన్నారు .మండలంలోని రెడ్డిపల్లి , ముద్దం వారిపల్లి గ్రామాల్లో మండల వ్యవసాయ అధికారి జాకీర్ షరీఫ్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రైతులు పంట పొలాల్లో రసాయన ఎరువులను అధికంగా వాడటం వల్ల పంటల వ్యాధి నిరోధక శక్తి తగ్గి తెగుళ్ల వ్యాప్తి కనపడుతుంది.ఇప్పటికైనా రైతులు రసాయనకేరులను తగ్గించి సేంద్రీయ ఎరువులవైపు మొగ్గు చూపితే పంటల వ్యాధినిరోధక శక్తి పెరిగి అధిక దిగుబడులతో పాటు మంచి వాతావరణాన్ని కూడా ప్రకృతికి అందివ్వగలమని ఆయన తెలిపారు.వరిలో సుడిదొమా ,ఎండు తెగులు నివారణకి సూచనలు ,సలహాలు యాజమాన్య పద్ధతుల గురించి మండల వ్యవసాయ అధికారి జాకీర్షరీఫ్ రైతు సోదరులకు వివరించారు .కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయ కులు ఎస్ .ఫరీద్ మరియు సీఎన్ అఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

## రైల్వే స్టేషన్ ఆదాయంలో సికింద్రాబాద్ కు నాలుగో స్థానం

**సికింద్రాబాద్/కంటోన్మెంట్ / శాసనసభ అక్టోబర్ 08 :** సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ఆదాయంలో నాలుగో స్థానంలో నిలిచింది. 2023-24 ఏడాదికి సంబంధించి ఎక్కువ ఆదాయం పొందిన రైల్వేస్టేషన్ల జాబితాను రైల్వేశాఖ తాజాగా ప్రకటించింది.ఈ జాబితాలో ఢిల్లీ మొదటి స్థానంలో, హౌరా రెండో స్థానం, చెన్నై మూడో స్థానంలో నిలిచాయి.న్యూఢిల్లీ స్టేషన్ నుంచి రూ.3,337 కోట్ల ఆదాయం రాగా, హైరా స్టేషన్ నుంచి రూ.1,692 కోట్లు, చైన్నై సెంట్రల్ నుంచి రూ.1,299 కోట్లు, సికింద్రాబాద్ నుంచి రూ.1,276 కోట్ల ఆదాయం సమకూరింది.

## శ్రీ అవధూత అబ్బిరెడ్డి స్వామి దసరా ఉత్సవాలు 13న బండలాగుడు పోటీలు



**అట్లూరు / శాసనసభ అక్టోబర్ 08 :** మండలంలోని కడప బద్వేలు ప్రధాన రహదారి అట్లూరుక్రాస్ రోడు వద్ద వెలసిన శ్రీ అవధూత అబ్బిరెడ్డి స్వామి దేవాలయంలో నేటి నుంచి ఐదు రోజుల పాటు దసరా ఉత్సవాలను అత్యంత వైభవంగా ఆలయ కమిటీ, పోతిరెడ్డి రెడ్డయ్య ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు నేడు 9వ తేదీన ఆలయ ధ్వజస్తంభ ప్రతిష్ట, కుంబాభిషేకం, గణపతి పూజతో మొదలై పహనగవ్యము రక్షాధారణ యాగశాల ప్రవేశం మంగళహారతి, మంత్రపుష్పం స్వామికి విశేష పూజలు నిర్వహిస్తారు పదవ తేదీన కాల పూజ చండి పారాయణం దీక్షాహెూమం శివునికి ఏకాదశ రుద్రాభిషేకం పంచామృత అభిషేకం మంగళ హారతి 11వ తేది శుక్రవారం చండి పారాయణం బింబకలాన్యాసము ఆలయ ధ్వజస్తంభం ప్రతిష్ట ఆలయానికి బలిదానము కుంకుమార్చన మహా నైవేద్యం12 వ తేది శనివారం దీక్షా హెూమము దుర్గాదేవి, సరస్వతి హెూమాలు మంగళ హారతులు చివరగా 13వ తేదీన ఆదివారం నాడు దీక్షా హెూమం నవ చండీయాగము ఆయుష్య హెూమం మహా పూర్ణాహుతి మహా నైవేద్యం బ్రాహ్మణ వేద ఆశీర్వచనంతో మంగళ హారతి తో విశేష పూజలు స్వామికి నిర్వహిస్తారు ఆదివారం మధ్యాహ్నం రెండు గంటలకు బండలాగుడు పోటీలను ఆలయ కమిటీ నిర్వహిస్తున్నారు, మొదటి బహుమతి 70, 116 , రెండవ బహుమతి 50,116 మూడవ బహుమతి 30,116, నాలుగోవ బహుమతి 20,116 ఐదవ బహుమతి 10, 116, ఆరో బహుమతి 5, 116లు, ఐదు రోజుల ఉత్సవాలలో ప్రతిరోజు రాత్రి చెక్కభజనను వరుసగా నాలుగు రోజులు నిర్వహిస్తున్నారు చివరి రోజు ఆదివారం రాత్రి డీజే కోలాట బృందంతో సాంస్కృతిక కార్యక్రమాలను ఆలయ కమిటీ భారీ ఎత్తున నిర్వహిస్తున్నారు నేటి నుంచి జరిగే అబ్బిరెడ్డి స్వామి దసరా ఉత్సవాలలో మండల ప్రజలు, భక్తులు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని అబ్బి రెడ్డి స్వామి ఆలయ కమిటీ, మరియు ఆలయ నిర్వహణ పోతిరెడ్డి రెడ్డయ్య తెలిపారు.

## గృహ నిర్మాణాల్లో అవినీతికి పాల్పడిన వారిపై క్రిమినల్ కేసు పెట్టాలి



**జమ్మలమడుగు ముద్దనూరు మండలం / శాసనసభ అక్టోబర్ 08 :** ముద్దనూరు లో గృహ నిర్మాణాల్లో అవినీతి అక్రమాలకు పాల్పడి చేతి వాటం ప్రదర్శించిన హౌసింగ్ ఎఇ,ఇంజనీరింగ్ అసిస్టెంట్ పై క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బి.దస్తగిరి రెడ్డి, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్ డిమాండ్ చేశారు.మంగళవారం స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహంలో విలేకరులతో వారు మాట్లాడుతూ సొంతింటి కలను సాకారం చేసుకోవాలనే ఆశతో పేదలు నిర్మించుకునే పక్కా గృహ నిర్మాణాల్లో అధికారులు అవినీతి అక్రమాలకు పాల్పడడం దారుణమన్నారు.ప్రభుత్వ నిబంధనలు పక్కన పెట్టి ఇల్లు నిర్మించని అనర్హులకు, పాత ఇండ్లకు బిల్లులు చేసి ఇసుక,సిమెంట్, కడ్డీలు మంజూరు చేయడం ఎఇ, ఇంజనీరింగ్ అసిస్టెంట్ అవినీతికి పరాకాష్ట అన్నారు. నిజమైన లబ్ధిదారులకు బిల్లులు,కడ్డీలు మంజూరు చేసేందుకు సిమెంట్, ఇసుక కూపన్లు ఇచ్చేందుకు లబ్ధిదారుల నుండి డబ్బులు డిమాండ్ చేసి వేధింపులకు గురి చేయడం బాధాకరం అన్నారు.నకిలీ లబ్ధిదారులను పంపి సంతకాలు ఫోర్జరీ చేయించి ఇసుక, సిమెంట్, కడ్డీలు తరలించి బ్లాక్ లో అమ్ముకోవడం అవమాన కరమన్నారు.పక్కా గృహాల నిర్మాణాల్లో జరిగిన కుంభకోణం, అధికారులు సమన్వయంతో చేసిన అవినీతి అక్రమాలపై తక్షణమే హౌసింగ్ పీడీ,కలెక్టర్ సమగ్ర విచారణ జరపాలన్నారు. అవినీతికి పాల్పడిన హౌసింగ్ ఎఇ, ఇంజనీరింగ్ అసిస్టెంట్ పై క్రిమినల్ కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో సిపిఎం నియోజకవర్గ కార్యదర్శి జి. ఏసుదాసు పాల్గొన్నారు.

## గండికోట ప్రాజెక్ట్ నిర్వాసితులకు భూమి, ఆర్.ఆర్. ప్యాకేజీ అమలు చేయాలి - సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.వెంకటేశ్వర్లు డిమాండ్.




**జమ్మలమడుగు నియోజకవర్గం, / శాసనసభ అక్టోబర్ 08 :** ముద్దనూరు మండలం, కొత్త చౌట్టిపల్లె, శెట్టివారిపల్లె తదితర గ్రామాలను భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్), సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.వెంకటేశ్వర్లు, సిపిఎం కడప జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ లతో కూడిన సిపిఎం బృందం గండికోట రిజర్వాయర్ మునక ప్రాంత బాధిత ప్రజలను కలిసి వారి సమస్యలను తెలుసుకొని ముద్దనూరు ఆర్ అండ్ బి బంగ్లా నందు "ప్రెస్ మీట్" నిర్వహించారు.భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్), సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.వెంకటేశ్వర్లు గారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... జమ్మలమడుగు నియోజకవర్గం, కొండాపురం, ముద్దనూరు మండలలోని ముంపునకు గురైన 22 గ్రామాల నిర్వాసిత ప్రజలకు, పెండింగ్ లో ఉన్న ముంపు పరిహారాన్ని చెల్లించాలని డిమాండ్ చేశారు. భూములు, ఇల్లు, పశు వులు, దిబ్బలు, గడ్డి కళాలు, స్వగ్రామాలను సర్వస్వం త్యాగం చేశారని, కానీ 14 గ్రామాలకు మాత్రమే అంతంత మాత్రం పరిహారం ఇచ్చారని, 2013 ఆర్.ఆర్. ప్యాకేజీ ప్రకారం ఎకరాకు మూడు ఎకరాలు భూమి, వారి పాత ఇల్లుకు నిర్మాణాలకు స్థలం, రోడ్లు కరెంటు స్కూల్లో ఆసుపత్రులు వంటి కనీస మౌలిక సౌకర్యాలు కల్పించాలని, ఇంటి నిర్మాణానికి 17 లక్షలు ప్యాకేజీ ఇవ్వాల్సి ఉండగా ఏ ఒక్కరికి ఆర్.ఆర్. ప్యాకేజీ ప్రకారం 20 సంవత్సరాలుగా సుమారు 20,000 మంది ప్రజలకు ఇప్పటివరకు ఇవ్వలేదు అని ఆరోపించారు. ఒక తరం కూడా మారుతోందని ఎద్దేవ చేశారు. స్థానికేతరులు మునక ప్రాంత ప్రజలకు ఇవ్వాల్సిన వందలాది ఎకరాలు ప్రభుత్వ భూములను ప్రధాన అధికార, ప్రతిపక్ష పార్టీలకు చెందిన రాజకీయ నాయకులు, అధికారంలో ఉన్నప్పుడు వారి వారి అనుచరులు ఆ భూములను అక్రమంగా అనర్హులు వందల ఎకరాలు ఆక్రమించుకొని , పట్టాలు పొంది, అదుపులో పెట్టుకొని అనుభవిస్తున్నా అధికారులు కళ్ళు అప్పగిచ్చి చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని ఎటువంటి చట్టబద్ధమైన చర్యలు తీసుకోకుండా ఉన్నారు అని ఎత్తిచూపారు. ఉన్నతాధికారుల అవినీతికి బొజ్జంగా ఈ రెండు మండలాలు మారిందన్నారు. అవన్నీ రద్దుచేసి అర్హులైన నిర్వాసితులకు చట్టబద్ధంగా ఆర్.ఆర్. ప్యాకేజీ ప్రకారం చెల్లించాలని, పెండింగ్ లో ఉన్న ప్యాకేజీని కూడా చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. లేకుంటే పెద్ద ఎత్తున నిర్వాసిత ప్రజలతో కలిసి భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్), సిపిఎం ప్రజా ఉద్యమాన్ని తీసుకొని వస్తుందని, కడప జిల్లా కలెక్టర్ ఆఫీస్ ముందు నిరవధిక నిరాహార దీక్షలు నిర్వాసిత ప్రజలతో భూసాధన కమిటీలు ఏర్పాటు చేసి గ్రామ గ్రామాన నిర్వాసితులు కదిలించి ప్రారంభిస్తుందని వారు హెచ్చరించారు.ఈ విలేకరుల సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.మనోహర్, జీ.శివకుమార్, జిల్లా కమిటీ సభ్యులు వి.అన్వేష్, బి.దస్తగిరి రెడ్డి, ,సీపీఎం జమ్మలమడుగు పట్టణ కార్యదర్శి జి ఏసుదాసు, సిఐటియు నాయకులు విజయ్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవోకు టిడిపి నాయకుల శుభాకాంక్షలు



**బద్వేలు/ శాసనసభ అక్టోబర్ 08 :** నూతనంగా గోపవరం మండల ఎంపీడీవో గా రామనాథ్ రెడ్డి బాధ్యతలను స్వీకరించిన విషయం తెలిసిందే. ఈ మేరకు ఎంపీడీవో రామనాథ్ రెడ్డి ని మండల తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులైన కాలువ పల్లె సర్పంచ్ శ్రీనివాసులు మండల ఉపాధ్యక్షులు రామ్మోహన్ రెడ్డి జిల్లా పార్లమెంటు రైతు కమిటీ కార్యదర్శి పళ్లెం ఎల్లారెడ్డి రామసుబ్బారెడ్డి రామానాయుడు మరి కొంతమంది ప్రధాన నాయకులు కలిసి మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఘనంగా శాలవాతో సన్మానం చేశారు. నూతనంగా బాధ్యతలను స్వీకరించిన ఎంపీడీవో రామనాథ్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలను తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ మండల అభివృద్ధికి అహర్నిశలు శ్రమించాలన్నారు. తెలుగుదేశం పార్టీ హయాంలో ప్రతి గ్రామానికి మౌలిక సదుపాయాలను కల్పించాలన్నారు. అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలను అందించేందుకు ముమ్మర ప్రయత్నాలు చేయాలన్నారు. అదేవిధంగా ప్రతి గ్రామంలో పారిశుధ్యం పై ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఎంపీడీవోను టిడిపి నాయకులు కోరారు. అనంతరం ఎంపీడీవో రామ నాథ్ రెడ్డి మాట్లాడుతూ మండల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తామని నాయకులకు హామీ ఇచ్చారు. నాయకుల అభిమానానికి ధన్యవాదాలు తెలిపారు. ఏ గ్రామంలోనైనా సమస్య ఏర్పడితే వెంటనే తమ దృష్టికి తేవాలని ప్రజలతోపాటు నాయకులను కూడా కోరారు. ఇప్పటికే ఆయా గ్రామాల కార్యదర్శులతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసామన్నారు. సమస్యల పరిష్కారం కోసం ఎప్పటికప్పుడు ప్రత్యేక చర్యలు చేపట్టాలని తెలుపమన్నారు.

## కాంగ్రెస్ గాలి మాటలకి చెక్ పెట్టిన హర్యానా ప్రజలు

### హర్యానాలో కాంగ్రెస్ పార్టీ కొంప ముంచిన ఏడు గ్యారెంటీలు..!



**సికింద్రాబాద్/కంటోన్మెంట్ / శాసనసభ అక్టోబర్ 08 :** హర్యానాలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ హ్యాట్రిక్ ఎదురు దెబ్బ తగిలింది. తెలంగాణ, కర్ణాటకలో గ్యారెంటీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలం కావడంతో హర్యానా ప్రజలు కాంగ్రెస్ పార్టీని నమ్మలేదు. పది ఏండ్లు పాలించిన పార్టీకి తిరిగి ప్రజలు పట్టం కట్టారు.కర్ణాటకలో ఐదు గ్యారెంటీలు, తెలంగాణలో ఆరు గ్యారెంటీలు అని ఆశ పెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి హర్యానాలో హ్యాట్రిక్ ఎదురుదెబ్బ తగిలింది.తెలంగాణ,కర్ణాటక తరహాలో హర్యానాలో ఏడు గ్యారెంటీలు ప్రకటించింది ప్రతీ మహిళకు నెలకు రూ.2000,వృద్ధాప్య, వికలాంగ, వితంతు పెన్షన్లు నెలకు రూ.6000,2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు,300 యూనిట్ల ఫ్రీ కరెంటు,పేదలకు 100 గజాల ప్లాట్, రూ.3.5 లక్షల, రెండుగదుల ఇండ్లు,25 లక్షల ఆరోగ్య భీమా వంటి హామీలు ఇచ్చిన వాటిని హర్యానా ప్రజలు తిరస్కరించారు.

## ఇసుక లారీ స్వాధీనం

### సీఐ నాగభూషణ్



**బద్వేలు / శాసనసభ అక్టోబర్ 08 :** గోపవరం మండలం పి పి కుంట తనిఖీ కేంద్రం వద్ద ఎటువంటి అనుమతులు లేని ఇసుక లారీని స్వాధీనపరచుకున్నట్లు రూరల్ సీఐ నాగభూషణ్ మంగళవారంతెలిపారు. నెల్లూరు జిల్లా మర్రిపాడు మండలం సోమశిల నుండి ఎటువంటి బిల్లులు లేకుండా నంద్యాల కు అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న AP 39 U 4698 నెంబర్ గల లారీని సీజ్ చేసి డ్రైవర్ అందలం రమణయ్య మరియు ఓనర్ విక్రమ నరసింహ రెడ్డి ల పై బద్వేల్ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసి అరెస్ట్ చేయడమైనది. గత పది రోజుల నుండి ఇసుక అక్రమ రవాణా పై గట్టి నిఘా ఉంచడమైనది. ఇప్పటి వరకు ఇసుకను అక్రమంగా నంద్యాల మరియు గిద్దలూరు ప్రాంతాలకు రవాణా చేస్తూ పట్టుబడిన 01 టిప్పర్ మరియు 03 ఇసుక లారీల ను ,అలాగే అట్లూరు నందు రెండు ఇసుక ట్రాక్టర్లను స్వాదీన పరుచుకొని సంబంధిత వ్యక్తులపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేయడమైనది.ఎవరైనా అనుమతి లేకుండా ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని బద్వేల్ రూరల్ సీఐ నాగభూషణ్ హెచ్చరించారు.

## తెలంగాణలో ఎస్సీ వర్గీకరణ కోసం జ్యుడిషియల్ కమిషన్

ఎస్సీ వర్గీకరణ కోసం ఏర్పాటైన తెలంగాణ క్యాబినెట్ సబ్ కమిటీ తాజాగా ప్రభుత్వానికి కీలక సిఫారసు చేయాలని నిర్ణయించింది. ఎస్సీ రిజర్వ్ డ్ కులాలను వర్గీకరించడంపై అధ్యయనం చేసేందుకు ఏక సభ్య జ్యుడిషియల్ కమిషన్ ను ఏర్పాటు చేయాలని రాష్ట్ర క్యాబినెట్ కు సూచించనుంది. రాష్ట్ర నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన నేడు క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశం జరిగింది. మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, దామోదర రాజనర్సింహ, సీఎస్ శాంతి కుమారి, అడ్వొకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.ఎస్సీ వర్గీకరణ అంశంపై ఈ సబ్ కమిటీ ఇప్పటికే మూడు పర్యాయాలు సమావేశమైంది. 2011 జన గణన డేటాను ఉపయోగించుకుని ఎస్సీ వర్గీకరణ చేయాలని ఈ సబ్ కమిటీ తీర్మానించింది. ఈ క్రమంలో, సుప్రీంకోర్టు లేదా, హైకోర్టు రిటైర్డ్ జడ్జితో ఏక సభ్య జ్యుడిషియల్ కమిషన్ ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి సూచించాలని నేటి సమావేశంలో ఈ కమిటీ నిర్ణయం తీసుకుంది. ఎస్సీ కులాల్లో అంతర్గతంగా వెనుకబడి ఉన్న కులాలు ఏవో గుర్తించేందుకు ఈ కమిషన్ తో అధ్యయనం చేయించాలని భావిస్తోంది.

## రెండు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలపై ప్రధాని మోదీ స్పందన

హర్యానా, జమ్మూ కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం ప్రధాని నరేంద్ర మోదీ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. హర్యానా ప్రజలు హృదయపూర్వకంగా తమను ఆశీర్వదించారని హర్షం వ్యక్తం చేశారు. బీజేపీకి మరోసారి స్పష్టమైన మెజారిటీ ఇచ్చిన హర్యానా ప్రజలకు సెల్యూట్ చేస్తున్నానని తెలిపారు.ఇది సుపరిపాలన, అభివృద్ధి రాజకీయాలకు దక్కిన విజయం అని అభివర్ణించారు. హర్యానా ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు బీజేపీ ప్రభుత్వం శక్తివంచన లేకుండా కృషి చేస్తుందని హామీ ఇస్తున్నానని మోదీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా బీజేపీ కార్యకర్తలందరికీ హృదయపూర్వక శుభాభినందనలు తెలియజేస్తున్నానని ట్వీట్ చేశారు. ఈ ఘనవిజయం కోసం బీజేపీ శ్రేణులు అవిశ్రాంతంగా పనిచేశాయని కొనియాడారు. ప్రజలకు మంచి పాలన అందించడమే కాకుండా, అభివృద్ధి అజెండాను ప్రజల్లోకి తీసుకెళ్లారని ప్రశంసించారు.ఇక, జమ్మూ కశ్మీర్ లో బీజేపీ సాధించిన ఫలితాల పట్ల గర్విస్తున్నానని ప్రధాని మోదీ వెల్లడించారు. "బీజేపీకి ఓటు వేయడంపై ద్వారా మాపై నమ్మకం ఉంచిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు. జమ్మూ కశ్మీర్ ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతూనే ఉంటామని మాటిస్తున్నాను. ఈ సందర్భంగా తీవ్రంగా శ్రమించిన మా కార్యకర్తలను అభినందిస్తున్నాను. ఏదేమైనా జమ్మూ కశ్మీర్ లో జరిగిన ఈ ఎన్నికలు చాలా ప్రత్యేకమైనవి. ఆర్టికల్ 370, 35(ఏ) తొలగింపు తర్వాత జరిగిన మొదటి ఎన్నికలు ఇవి. ప్రజాస్వామ్యంపై నమ్మకం ఉందని చాటుతూ ప్రజలు భారీగా పోలింగ్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జమ్మూ కశ్మీర్ లోని ప్రతి ఒక్కరినీ అభినందిస్తున్నాను" అంటూ మోదీ పేర్కొన్నారు.

## కలసపాడు అమ్మవారి శాలను సందర్శించిన నల్లేరు విశ్వనాధ రెడ్డి :



**కలసపాడు / శాసనసభ అక్టోబర్ 08 :** దసరా ఉత్సవాలలో భాగంగా మంగళవారం అమ్మవారు గాయత్రీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. గాయత్రి దేవి అలంకరణలో ఉన్న కన్యకా పరమేశ్వరి దేవి ని సందర్శించుకున్న వైఎస్ఆర్సిపి నియోజకవర్గ సమన్వయకర్త న్యూలేరు విశ్వనాథరెడ్డి అమ్మవారి ఆశీస్సులు పొందారు .ఈ సందర్భంగా విశ్వనాథరెడ్డి కలసపాడు ఎంపిటిసి షరీఫ్, బి బాలంకిరెడ్డి లకు చిరు సన్మానం నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేసిన ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కామ్ శెట్టి సుదర్శన్ .కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

శాసనసభ
బుధవారం 09 అక్టోబర్ - 2024

## దోమల నియంత్రణకు కొత్తగా కూల్ ఫాగింగ్ మిషనరీ..
## సౌత్ ఇండియాలోనే మొదటిసారిగా..



హైదరాబాద్ / శాసనసభ అక్టోబర్ 08 : గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) క్లిష్టమైన వ్యర్థాల నిర్వహణ సవాళ్లను పరిష్కరించడం ద్వారా నగర పరిశుభ్రతను పెంపొందించడంలో గణనీయమైన పురోగతిని సాధిస్తోంది.సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ కోసం అత్యాధునిక ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ అభివృద్ధి ప్రయత్నాల్లో భాగంగా, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మంగళవారం ఆపరేటర్లతో సమావేశాన్ని ఏర్పాటు చేసి, అమలు చేయడానికి వినూత్న పరిష్కారాలను అన్వేషించింది. వ్యర్థాల నిర్వహణ కోసంకార్యాచరణ సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి , వీధి ఊడ్చడం, చెత్త సేకరణ, పౌరుల ఫిర్యాదులను పరిష్కరించడం , అన్ని సంబంధిత సేవలను సమగ్రంగా పర్యవేక్షించడం వంటి సేవలను అందించడానికి అత్యాధునిక సాంకేతికతను కలిగి ఉంటుంది.సమావేశంలో, 11 కంపెనీలు/ఆపరేటర్లు వ్యర్థాల నిర్వహణ సామర్థ్యం , స్థిరత్వాన్ని మెరుగుపరచడం లక్ష్యంగా తమ వ్యూహాలు , సాంకేతికతలను సమర్పించారు. మెరుగైన సర్వీస్ డెలివరీని నిర్ధారించడానికి సమర్థవంతమైన పర్యవేక్షణ వ్యవస్థలను అనుసంధానించే అత్యంత అనుకూలమైన సాంకేతికతను ఎంపిక చేస్తుంది. జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి కాటా అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ఉన్నతాధికారులు

( మొదటి పేజీ తరువాయి )

## రేపు ఒక భారీ ప్రకటన రానుంది... సిద్ధంగా ఉండండి: మంత్రి నారా లోకేశ్

ఏపీ మంత్రి నారా లోకేశ్ ఆసక్తికర ట్వీట్ చేశారు. ఇవాళ టాటా సన్స్ సంస్థ బోర్డు చైర్మన్ నటరాజన్ చంద్రశేఖర్ తో అద్భుతమైన సమావేశం జరిగిందని వెల్లడించారు. దీనికి సంబంధించి రేపు ఒక భారీ ప్రకటన వెలువడనుంది... సిద్ధంగా ఉండండి అంటూ లోకేశ్ తన ట్వీట్ లో పేర్కొన్నారు. ఈ మేరకు టాటా సన్స్ చైర్మన్ చంద్రశేఖరన్ తో కలిసున్న ఫొటోను కూడా పంచుకున్నారు. లోకేశ్ ట్వీట్ చూస్తుంటే... రాష్ట్రానికి ఒక భారీ పరిశ్రమ వచ్చే అవకాశాలున్నట్టు అర్థమవుతోంది.

## ఎన్నికల్లో అతివిశ్వాసం పనికిరాదు: హర్యానాలో ఒక్క సీటూ రాకపోవడంపై కేజ్రీవాల్

ఎన్నికల్లో అతివిశ్వాసం పనికిరాదని ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ వ్యాఖ్యానించారు. హర్యానా ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ ఒంటరిగా పోటీ చేసి ఖాతా కూడా తెరవలేదు. 90 అసెంబ్లీ స్థానాలకు గాను బీజేపీ 47, కాంగ్రెస్ 37, ఐఎన్ఎల్డీ 3 స్థానాల్లో ఆధిక్యంలో ఉన్నాయి. ఇతరులు మూడు స్థానాల్లో ముందంజలో ఉన్నారు. కానీ 90 సీట్లకు గాను 89 స్థానాల్లో పోటీ చేసిన ఆమ్ ఆద్మీ పార్టీ ఒక్కచోటా విజయం దక్కించుకోలేకపోయింది. ఈ క్రమంలో కేజ్రీవాల్ ఆసక్తికర ట్వీట్ చేశారు.ఢిల్లీలో ఆమ్ ఆద్మీ పార్టీ మున్సిపల్ కౌన్సిలర్లను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ... ఈ ఫలితాలు (హర్యానా ఎన్నికలు) అతిపెద్ద గుణపాఠం... ఎప్పుడూ అతివిశ్వాసం ఉండరాదని కేజ్రీవాల్ అన్నారు. హర్యానాలో ఫలితాలు ఎవరికి అనుకూలంగా ఉంటాయో చూద్దామని వ్యాఖ్యానించారు. ఏ ఎన్నికలను కూడా తేలికగా తీసుకోవద్దని సూచించారు. ప్రతి ఎన్నిక, ప్రతి సీటు కూడా ఎంతో క్లిష్టమైనదన్నారు.

## హర్యానా, జమ్మూకశ్మీర్ ఎన్నికల ఫలితాలపై స్పందించిన కేటీఆర్

హర్యానా, జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. నేటి ఎన్నికల ఫలితాలతో కొన్ని అంశాల్లో స్పష్టత వచ్చిందని ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. మహారాష్ట్ర, ఝార్ఖండ్, ఢిల్లీ ఎన్నికల ఫలితాల తర్వాత మరింత స్పష్టత వస్తుందన్నారు.2029 ఎన్నికల్లో జాతీయ పార్టీలైన బీజేపీ, కాంగ్రెస్ మేజిక్ ఫిగర్‌కు దూరంగా ఆగిపోతాయన్నారు. తదుపరి కేంద్ర ప్రభుత్వ ఏర్పాటులో ప్రాంతీయ పార్టీలే కీలకమవుతాయన్నారు. దశాబ్దం, అంతకంటే ఎక్కువ కాలమే ఈ పరిస్థితి కొనసాగవచ్చని అభిప్రాయపడ్డారు.ఐదు హామీల పేరుతో కర్ణాటకలో, ఆరు గ్యారెంటీల పేరుతో తెలంగాణలో, 10 హామీలతో హిమాచల్ ప్రదేశ్‌లో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి హర్యానా ప్రజలు మాత్రం బుద్ధి చెప్పారని, వారి అబద్ధపు హామీలను నమ్మలేదని పేర్కొన్నారు. ప్రపంచం ఇప్పుడు అన్ని విధాలుగా అనుసంధానమైందని, ఇలాంటి పరిస్థితుల్లో హామీలను అమలు చేయకుంటే నష్టం తప్పదని కాంగ్రెస్ పార్టీకి అర్థమై ఉంటుందన్నారు.

## హర్యానా, జమ్మూకశ్మీర్ ఫలితాలపై హరీశ్ రావు ఏమన్నారంటే...?

హర్యానా ఎన్నికల్లో బీజేపీ, జమ్మూకశ్మీర్ ఎన్నికల్లో కాంగ్రెస్-నేషనల్ కాన్ఫరెన్స్ కూటమి గెలుపు దిశగా వెళుతున్నాయి. ఈ ఫలితాలపై బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రెండు జాతీయ పార్టీల పట్ల ప్రజల్లో విముఖత ఉందనే విషయం స్పష్టంగా అర్థమవుతోందని ఆయన అన్నారు.కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీల గారడీని హర్యానా ప్రజలు నమ్మలేదని హరీశ్ చెప్పారు. కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లో కాంగ్రెస్ చేసిన మోసాన్ని హర్యానా ప్రజలు గమనించారని అన్నారు. ఆ ప్రభావం ఈ ఎన్నికల్లో కనిపించిందని చెప్పారు. ఈ ఫలితాలను చూసిన తర్వాతైనా సీఎం రేవంత్ రెడ్డి దృష్టి మళ్లింపు రాజకీయాలు, ప్రతీకార రాజకీయాలను మానుకోవాలని సూచించారు. ఆరు గ్యారెంటీలను, 420 హామీలను చిత్తశుద్ధితో అమలు చేయాలని హితవు పలికారు. జమ్మూకశ్మీర్ లో బీజేపీని అక్కడి ప్రజలు విశ్వసించలేదని చెప్పారు.

## పొలం పిలుస్తోంది పై రైతుల హర్షం





బద్వేలు / శాసనసభ అక్టోబర్ 08 : పొలం పిలుస్తుంది కార్యక్రమం పై బద్వేల్ నియోజకవర్గం రైతులు ఆనందోత్సాహాలను వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమం వల్ల వ్యవసాయంలో మరింత పట్టు చిక్కినట్లు అయిందని రైతులు పేర్కొంటున్నారు. బద్వేలు ఏడిఏ డాక్టర్ మర్రిపాటి నాగరాజ ఆధ్వర్యంలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. అట్లూరు మండలం మాడపూర్ రైతు సేవా కేంద్రం పరిధిలోని కామసముద్రం & కోనరాజుపల్లి గ్రామాల్లో ఈ కార్యక్రమం జరిగింది. అనంతరం గ్రామసభను నిర్వహించడం జరిగింది.రైతులు టార్పలిన్ షీట్స్, సోలార్ ఫెన్సింగ్, వ్యక్తిగత వ్యవసాయ పని ముట్లు, యంత్ర పరికరాలు, మద్దతు ధర, ప్రొక్యూర్మెంట్ వంటి ప్రభుత్వ పథకాలు ప్రయోజనాలు వివరించామన్నారు. అదేవిధంగా విత్తన శుద్ధి కొరకు ఇమిడా క్లో ప్రిడ్ అనే పురుగు మందు కిలో విత్తనము కు 4 మిల్లీ లీటర్ ల చొప్పున కలిపి విత్తుకోవాలి.మొవ్వ ఈగ నివారణకు కార్బొపురాన్ 3జి గుళికలు ఎకరాకు 2కిలోలు సన్న ఇసుకలో కలిపి పొలమంత సాళ్ళ లో వేసుకోవాలి.చెరువుల్లో నీరు లభ్యతను వరి పంట సాగు చేస్తామని రైతులు తెలియ చేశారు.పెరుగుతున్న జనాభా అవసరాలు తీరాలంటే తప్పని సరిగా ఖాళీ భూముల్లో పంటలు సాగు చేయాలి.భూముల్లో 365 రోజులు పంటల సాగు ఉండాలి.తదనుగుణంగా కార్యాచరణ ప్రణాళిక అమలు చేయాలని సిబ్బందికి సూచించారు.పొద్దుతిరుగుడు హైబ్రీడ్స్ మినికిట్స్ ఉచితంగా 2 కిలోలు చొప్పున రైతులకు ఇవ్వడం జరుగుతోంది.ప్రకృతి వ్యవసాయ విధానాలు పై రైతులకు సదరు సిబ్బంది అవగాహన కల్పించడం జరిగింది.మద్దిక ముని రెడ్డి గారి పసుపు పంట ను పరిశీలించి CLS APP లో తెగుళ్లను అప్లోడ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయధికారి శ్రీ జి. రామ కృష్ణయ్య, ఉటు కూరు వ్యవసాయ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త డా. టీ. భాగవత ప్రియ, జిల్లా వనరులు కేంద్రం కడప నుండి శ్రీమతి ఎం.శివ శైలజ, రైతు సేవా కేంద్రం వ్యవసాయ సహాయకులు శ్రీ ఎం. సందీప్ కుమార్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, సర్పంచ్ రాజవోలు వెంకట సుబ్బారెడ్డి, శేషారెడ్డి తదితర రైతులు పాల్గొన్నారు.

( మొదటి పేజీ తరువాయి )

## విద్యుత్ శాఖలో ఉద్యోగాల భర్తీకి త్వరలోనే భారీ నోటిఫికేషన్ ఇవ్వనున్నట్లు తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి

విక్రమార్క వెల్లడించారు.విద్యుత్ శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులన్నింటినీ భర్తీ చేస్తామన్నారు. ఖమ్మం, వరంగల్ జిల్లాల విద్యుత్ శాఖ అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. "పదేళ్లుగా నిలిచిన పదోన్నతులను ఇప్పటికే పూర్తి చేశాం. విద్యుత్ సమస్యల పరిష్కారానికి ప్రజలు 1912 నంబర్‌కు కాల్ చేయండి" అని సూచించారు."ఇటీవల వరదలకు నష్టపోయిన ప్రజలను ఆదుకొనే చర్యలు చేపట్టాం. వరదల సమయంలో శ్రమించిన విద్యుత్ సిబ్బందికి అభినందనలు. ఫీజు రీయంబర్స్‌మెంటు, స్కాలర్‌షిప్ బకాయిలను విడుదల చేస్తాం. దసరా కంటే ముందుగానే పెండింగ్ బకాయిలు విడుదల చేస్తాం" అని తెలిపారు.

## ఢిల్లీ పర్యటన వివరాలు వెల్లడించిన సీఎం చంద్రబాబు

సీఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటన ముగిసింది. అనంతరం, ఆయన ఢిల్లీలో మీడియా సమావేశం నిర్వహించి వివరాలు తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో మాట్లాడినప్పుడు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గురించి వివరించానని చంద్రబాబు వెల్లడించారు.గత ఐదేళ్లలో జరిగిన విధ్వంసం గురించి, రాష్ట్రం ఎలాంటి సమస్యలు ఎదుర్కొంటుందో వివరించానని, అదే సమయంలో రాష్ట్రం ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులను కూడా ప్రధాని దృష్టికి తీసుకెళ్లానని చెప్పారు. ఇవే అంశాలను ఆయనకు గతంలోనే చెప్పానని, తాజాగా మరోసారి వివరించానని తెలిపారు. కేంద్రం పథకాలను ఉపయోగించుకోకపోవడం, కేంద్రం పథకాలకు మ్యాచింగ్ గ్రాంట్‌లు విడుదల చేయకపోవడం, కేంద్రం ఇచ్చిన నిధులను వేరే ప్రయోజనాల కోసం మళ్లించడం వంటి గత ప్రభుత్వ చర్యలను ప్రధానికి తెలియజేశానని చంద్రబాబు పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్టుకు తొలి దశ కింద రూ.12,500 కోట్లను క్లియర్ చేసినందుకు, కొత్త డయాఫ్రం వాల్ నిర్మాణానికి ఆమోదం తెలిపినందుకు ప్రధానికి కృతజ్ఞతలు తెలియజేశాను అని వెల్లడించారు. అమరావతికి తొలి దశ కింద రూ.15 వేల కోట్లు ఇచ్చేందుకు ప్రపంచబ్యాంకు ముందుకొచ్చిందని, వచ్చే డిసెంబరు నుంచి అన్ని పనులు ప్రారంభమవుతాయని అన్నారు.రాష్ట్రంలో జరిగిన విధ్వంసాన్ని ఎక్కడికక్కడ సరిదిద్దుకుంటూనే, స్వర్ణాంధ్రప్రదేశ్-2047 విజన్ డాక్యుమెంట్ తయారుచేస్తున్నాం అని ప్రధాని మోదీకి వివరించానని తెలిపారు. రాష్ట్రంలో నిర్మించాల్సిన జాతీయ రహదారుల జాబితాను కూడా ప్రధానికి అందించానని, వాటిని సకాలంలో పూర్తి చేయాలని కోరానని వెల్లడించారు.ఇంకా పలు అంశాలపై ప్రధాని మోదీకి స్పష్టత ఇచ్చానని చంద్రబాబు పేర్కొన్నారు. చాలావరకు ప్రధాని సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఇదే సహకారం భవిష్యత్తులోనూ ఉంటుందని ఆయన హామీ ఇచ్చారని, వారికి ధన్యవాదాలు తెలియజేశానని వివరించారు. ప్రధానితో సమావేశం తర్వాత కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌ను కలిశానని, ఆయనతో పలు విషయాలు కూలంకషంగా చర్చించానని చంద్రబాబు వెల్లడించారు. విశాఖ రైల్వే జోన్ అంశాన్ని ఆయనతో చర్చించానని, గత ప్రభుత్వం భూమి ఇవ్వలేకపోయిన విషయాన్ని, తాము అధికారంలోకి వచ్చాక భూమి కేటాయించిన అంశాన్ని ప్రస్తావించానని తెలిపారు. ఇక, ఇతర కేంద్ర మంత్రులు కూడా తమ పరిధిలో ఏపీ ప్రయోజనాల పట్ల సానుకూలంగా స్పందించారని చంద్రబాబు వివరించారు.

## సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో 10 నెలలు 321 కంపెనీలురూ.7,108 కోట్ల పెట్టుబడులు

గజం భూమి కూడా వృథా పోనీకుండా చర్యలు : ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు దావోస్, అమెరికా, దక్షిణ కొరియాలో చేపట్టిన పర్యటనలతో రాష్ట్రంలో పెట్టుబడులు పెరిగాయి. విదేశీ పర్యటనలో భాగంగా ఇరువురు నేతలూ వివిధ కంపెనీలతో జరిపిన విస్తృత చర్చల ఫలితంగా అనేక సంస్థలు రాష్ట్రంలో తమ కంపెనీలను ఏర్పాటు చేసుకునేందుకు ముందు కొచ్చాయి. పరిశ్రమల శాఖ సైతం పెట్టుబడులు పెట్టే కంపెనీలతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ వారికి అవసరమైన భూమిని సమకూర్చే ప్రయత్నం చేస్తోంది. దీంతో కంపెనీలు తీసుకొచ్చే క్రతువులో కీలక భూమిక పోషిస్తోంది. టీజీఐఐసీ ఆధ్వర్యంలో పరిశ్రమల ఏర్పాటు, అనుమతుల ప్రక్రియ వేగంగా ముందుకు సాగుతోంది. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు వచ్చిన ప్రతి సంస్థకు టీజీఐఐసీ భరోసా ఇస్తోంది.పరిశ్రమల స్థాపనకు ముందుకొచ్చే కంపెనీల పూర్వాపరాలను పరిశీలించిన అనంతరం రాష్ట్ర ప్రభుత్వ పరిశ్రమల పాలసీలకు అనుగుణంగా ఉన్న కంపెనీలకు ప్రభుత్వం అందించే అన్నీ సౌకర్యాలను కల్పిస్తున్నామని విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు. కంపెనీలకు అందించే ప్రతి గజం భూమి సద్వినియోగం అయ్యేలా చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. గత నెలలో పరిశ్రమలకు చేసిన పలు భూమి కేటాయింపుల వివరాలను వెల్లడించారు. గత నెలలోనే తెలంగాణ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ, స్టేట్ లెవెల్ ల్యాండ్ అలాట్‌మెంట్ కమిటీకి వచ్చిన భూకేటాయింపుల దరఖాస్తులను పరిశీలించిన తర్వాతే 70 కంపెనీలు భూకేటాయింపులకు అర్హమైనవి టీజీఐఐసీ గుర్తించిందని చెప్పారు. ఈ మేరకు దీనికి సంబంధించిన భూకేటాయింపులు ఉత్తర్వులు జారీచేసిందని పేర్కొన్నారు. దీంతో రాష్ట్రంలో రూ.1721 కోట్ల పెట్టుబడులు, ,543 మందికి ఉద్యోగావకాశాలు దక్కుతాయని తెలిపారు. భూకేటాయింపులు జరిగిన ముఖ్యమైన కంపెనీల వివరాలు లోహం మెటీరియల్స్ ప్రై.లి.(లిథియం అయాన్ బ్యాటరీ తయారీ పరిశ్రమ) రూ.502 కోట్ల పెట్టుబడులు. 414 మందికి ఉద్యోగాలు. ఇండోనేసియాకు చెందిన మయూర ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఫుడ్ ప్రాసెసింగ్ తయారీ పరిశ్రమ ఏర్పాటుకు రూ. రూ.158.80 కోట్ల పెట్టుబడి. 866 మందికి ఉపాధి జయదుర్గ హోమ్ డెకర్స్ రూ.114.12 కోట్ల పెట్టుబడులు. 950 మందికి ఉద్యోగాలు డ్రోగో డ్రోన్స్ ప్రై.లి రూ.34.63 కోట్ల పెట్టుబడులు. 300 మందికి ఉద్యోగావకాశాలు.
అమృతాంజన్ హెల్త్ కేర్ లిమిటెడ్ రూ.125.04 కోట్ల పెట్టుబడులు. 142 మందికి ఉద్యోగావకాశాలు

## నేడు పొలం పిలుస్తోంది



బద్వేలు / శాసనసభ అక్టోబర్ 08 : నేడు పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు బద్వేలు ఏడిఏ డాక్టర్ మర్రిపాటి నాగరాజ అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని ప్రతి రైతు వ్యవసాయంపై అవగాహన పెంపొందించు కున్నప్పుడే తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం పొందే అవకాశం ఉంటుందన్నారు. బుధవారం పొలం పిలుస్తోంది ఈ గ్రామాల్లోబద్వేల్ గుంతపల్లి,రఘునాధపురం గోపవరం కాలువ పల్లి, జే బీ పేట అట్లూరు కమలకూరు, వలసపాలెం సిద్ధవటం జ్యోతీ, పొన్నవోలు గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. వ్యవసాయ అభివృద్ధి పలు రకాలైన సూచనలను అందజేస్తామన్నారు.

## చెరువులను గుర్తించేందుకు హైడ్రా భారీ కసరత్తు




హైదరాబాద్ / శాసనసభ అక్టోబర్ 08 : గొలుసుకట్టు చెరువులకు ప్రసిద్ధి చెందిన నగరంలో అస్సలు ఎన్ని చెరువులుండేవి.. ఇప్పుడు ఎన్ని ఉన్నాయి లెక్కతేల్చేందుకు సర్వే ఆఫ్ ఇండియాతో కలిసి హైడ్రా పని చేస్తోంది.హబ్సిగూడలో ఉన్న సర్వే ఆఫ్ ఇండియా కార్యాలయానికి మంగళవారం తన అధికారుల బృందంతో హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ వెళ్లారు. సర్వే ఆఫ్ ఇండియా డైరెక్టర్ బీసీ పరీడా, సూపరింటెండెంట్ ఆఫ్ సర్వే దేబబ్రత పాలిట్‌తో పాటు ఇతర అధికారులతో హైడ్రా ఉన్నతాధికారుల సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సర్వే ఆఫ్ ఇండియా రూపొందించిన పాత మ్యాప్‌లను హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ పరిశీలించారు. 1971 %-% 72 సర్వే ప్రకారం నగరంలో ఎన్ని చెరువులున్నాయి.. ఎంత విస్తీర్ణంలో ఉన్నాయి.. ప్రస్తుతం వాటి పరిస్థితి ఏంటి. నాలాలు ఎలా.. ఎంత విస్తీర్ణంలో ఉండేవి.. ఇప్పుడు ఎంత మేర కబ్జా అయ్యాయని మ్యాప్‌లను పరిశీలించారు ఏవీ రంగనాథ్. దశాబ్దాల క్రితం నాటి మ్యాప్‌లతో పాటు.. నేటి పరిస్థితిని సరిపోల్చుతూ చెరువులు, నాలాల వివరాలను పవర్ పాయింట్ ప్రదర్శన ద్వారా సర్వే ఆఫ్ ఇండియా అధికారులు వివరించారు.ఇప్పటికే హెచ్ఎండీఏ, ఇరిగేషన్, జీహెచ్ ఎంసీ నుంచి సేకరించిన చెరువుల జాబితాతో.. సర్వే ఆఫ్ ఇండియా వద్ద ఉన్న సమాచారాన్ని క్రోడీకరించి చెరువులు, నాలాల పరిస్థితి, కనుమరుగైన చెరువులపై ఓ అవగాహన రానుంది. చెరువుల ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ల నిర్ధారించడంలో సర్వే ఆఫ్ ఇండియాను కూడా భాగస్వామ్యం చేయడం.. సర్వే ఆఫ్ ఇండియా అందించిన వివరాలతో హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ %-% మల్కాజిగిరి, సంగారెడ్డి జిల్లాల్లోని చెరువులపై సమగ్ర నివేదిక తయారీ చేయడం జరుగుతోందని హైడ్రా అధికారులు తెలిపారు. సర్వే ఆఫ్ ఇండియా సేకరించిన డేటాను డిజిటలైజేషన్‌తో పాటు.. అస్సలు చెరువుల విస్తీర్ణం ఎంత, నాలాల పొడవు, వెడల్పులను నిర్ధారించి పూర్తి వివరాలతో నివేదికను సిద్ధంగా ఉంచడం.. చెరువుల ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లను శాస్త్రీయ పద్ధతిలో నిర్ధారించి.. తదుపరి చర్యలను చేపట్టేందుకు కసరత్తు చేస్తున్నారు. ప్రాధాన్య క్రమంలో చెరువులను ఒకదాని తర్వాత ఒకటిగా పునరుద్ధరించేందుకు హైడ్రా చర్యలు తీసుకోనుంది.

## జమ్మూకాశ్మీర్ అభివృద్ధి కోసం ప్రజలతో కలిసి ముందుకెళ్తాం



హైదరాబాద్ / శాసనసభ అక్టోబర్ 08 : జమ్మూకశ్మీర్ ఎన్నికల ఫలితాలపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. జమ్మూ ప్రాంతంలో బీజేపీ విజయం చారిత్రాత్మకమని, గతంలో కంటే ఎక్కువ సీట్లు మరియు ఓట్లు పొందామన్నారు.జమ్మూ ప్రజలు మాతో ఉన్నారని మరోసారి నిరూపితమైందని, కాంగ్రెస్ ముక్త జమ్మూకాశ్మీర్ సాధనలో మేం విజయం సాధించామని కిషన్ రెడ్డి అన్నారు. కేంద్ర పార్టీ నాయకత్వ మార్గదర్శనంలో.. జమ్మూకశ్మీర్ రాష్ట్ర నాయకులు ఐకమత్యంతో అన్ని స్థాయిల్లో కష్టపడి పనిచేశారన్నారు కిషన్ రెడ్డి. జమ్మూకశ్మీర్ అసెంబ్లీలో గతంలో ఎప్పుడు కూడా సంపాదించనన్ని ఎక్కువ సీట్లలో బీజేపీ పార్టీ ఈ ఎన్నికల్లో విజయం సాధించిందని, ఇకపై జమ్మూకాశ్మీర్ అభివృద్ధి కోసం ప్రజలతో కలిసి మరింత కష్టపడి పనిచేస్తామన్నారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా.. ప్రధానమంత్రి మోడీ ఆత్మవిశ్వాసాన్ని తగ్గించామని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలకు ప్రజలే సరైన సమాధానం ఇచ్చారని, మోడీపై ప్రజలకున్న విశ్వాసమేంటో.. జమ్మూకాశ్మీర్, హర్యానా ఎన్నికల ఫలితాలు స్పష్టం చేశాయన్నారు కిషన్ రెడ్డి. అంతేకాకుండా.. ప్రజలు చూపించిన విశ్వాసంతోనే.. జమ్మూ ప్రాంతంలోని 43 అసెంబ్లీ స్థానాల్లో.. బీజేపీ 29 స్థానాలు గెలుచుకుందన్నారు. ఈ ప్రాంతంలో కాంగ్రెస్ కేవలం ఒక్క సీటు మాత్రమే గెలిచిందని ఆయన ఉద్ఘాటించారు. కాంగ్రెస్ ముక్త జమ్మూను ప్రజలు ఈ ఎన్నికల ద్వారా మరొకసారి నిరూపించారన్నారు కిషన్ రెడ్డి.

## సార్ కాపాడండి.. ఇరాక్ లో జగిత్యాల యువకుడి ఆవేదన..

హైదరాబాద్ / శాసనసభ అక్టోబర్ 08 : మంచి జీతంతో ఉద్యోగం ఇప్పిస్తానని ఏజెంట్లను నమ్మ మోసపోయనని ఓ యువకుడు సెల్ఫీ వీడియో సోషల్ మీడియాలో కలకలం రేపుతుంది. ఓ ఏజెంట్ గల్ఫ్ లో మంచి ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పడంతో ఇక్కడి వచ్చానని వాపోయాడు.తన మాటలు నమ్మి వస్తే గదిలో బంధించాడని తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఓ యువకుడు ఆవేదన వ్యక్తం చేశాడు. జగిత్యాల జిల్లా సారంగాపూర్ కు చెందిన పల్లపు అజయ్ రూ.2.70 లక్షలతో 14 నెలల క్రితం ఇరాక్ వెళ్లాడు. అజయ్‌కు ఉపాధి కల్పించేందుకు ఇరాక్‌లో వున్నవారికి ఏజెంట్.. అప్పగించాడు. అయితే వారు పని కల్పించకుండా అజయ్ పాస్ పోర్టు తీసుకున్నారు.అయితే ఇరాక్ లో వున్నందున వారి భాష రాక, బయటకు వెళ్లలేక బాధ అనుభవిస్తున్నానని అజయ్ తల్లిదండ్రులు రాధ, గంగయ్యలకు కన్నీరు పెట్టుకుంటూ సమాచారం అందించాడు. ఐదు నెలల క్రితం ఏజెంట్ ఇండియాకు రాగా.. అజయ్ తల్లిదండ్రులు అతడిని నిలదీశారు. దీంతో ఏజెంట్ రూ.లక్ష తిరిగి ఇచ్చాడు. వారు అజయ్‌కి డబ్బు పంపారు.

శాసనసభ



## అమ్మవారి సేవలో జుడిషియల్ మెజిస్ట్రేట్ డాక్టర్ పసుపులేటి శంకర్



**సిద్ధవటం / శాసనసభ అక్టోబర్ 08 :** సిద్ధవటం మండలం మాచుపల్లి రేణుక ఎల్లమాంబ దేవాలయంలో ఆదివారం సాయంత్రం దాదాపు 500 మంది మహిళలు గ్రామస్తులచే సామూహిక ప్రార్ధన జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ డాక్టర్ పసుపులేటి శంకర్ హాజరయ్యారు ఆలయ సంప్రదాయాలతో ఆయనకు భాజా బజంత్రీల మధ్య స్వాగతం పలికి ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్కృతి సంప్రదాయాలకు పెద్దపీట వేయాలని అన్నారు దేవీ నవరాత్రుల సమయంలో అమ్మవారి దర్శనం చేసుకుంటే ప్రతి ఒక్కరికి అమ్మవారి అనుగ్రహం ఉంటుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు రైతు సోదరు గ్రామ సర్పంచ్ ప్రతినిధి విజయభాస్కర్ రెడ్డి అమ్మవారి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## మైలవరం ఎంపీడీవోగా స్వీకరించిన రామచంద్రారెడ్డి



**జమ్మలమడుగు, మైలవరం మండలం / శాసనసభ అక్టోబర్ 08 :** మైలవరం ఎంపీడీవోగా శనివారం రామచంద్రారెడ్డి బాధ్యతలు స్వీకరించారు ఈయన జమ్మల మడుగు ఎంపీడీవోగా ఈఓపిఆర్డిగా, ఎలక్షన్లలో కర్నూలు జిల్లాలో విధులు నిర్వర్తించి తిరిగి ఈఓపిఆర్డిడిగా మైలవరం నియా మకమ య్యారు. ప్రస్తుతం మైలవరం ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించారు ఎంపీడీవో రామచంద్రా రెడ్డి మాట్లాడుతూ మండల అభివృద్ధికి ఎమ్మెల్యే ఎంపీపీ సహకారంతో కృషి చేస్తానని తెలిపారు.

## జమ్మలమడుగు ఎంపిడిఓగా సయీద్ ఉన్నిసా బాధ్యతలు



**జమ్మలమడుగు / శాసనసభ అక్టోబర్ 08 :** జమ్మలమడుగు పట్ట ణంలోని ఎంపిడిఓగా సయీద్ ఉన్నిసా శనివారం ఉదయం భాధ్యతలు చేపట్టడం జరిగింది. ఈమె గతంలో నంద్యాల జిల్లా కోవెలకుంట్ల మండల ఎంపిడిఓ గా పని చేశానని బదిలీల్లో భాగంగా జమ్మల మడుగు పట్టణం ఎంపిడిఓగా ప్రభుత్వం ఇక్కడ నియ్యమించడం జరిగిందని అన్ని శాఖల అధికారులతో మాట్లాడి పట్టణం అభివృద్ధికి చర్యలు చేపడుతా ఆమె పేర్కొన్నారు.

## వైద్య శిబిరాన్ని పరిశీలించిన ఆది- భూపేశ్




**జమ్మలమడుగు / శాసనసభ అక్టోబర్ 08 :** జమ్మలమడుగు నగరంలోని ముదునూరు రోడ్డు క్లబ్ ఆవరణలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆదివారం MLA ఆదినారాయణరెడ్డి, భూపేశా లు పరిశీలించారు. అనంతరం ఉచిత వైద్య శిబిరానికి వచ్చిన రోగుల ఆరోగ్య పరిస్థితులను సంబంధిత డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. వ్యాధిగ్రస్థులకు మెరుగైన వైద్యం కోసం వివిధ వైద్యశాలకు పంపారు.

## ఆ రెండు రాష్ట్రాల్లో బీజేపీకి ఓటమి ఖాయం

ఢిల్లీలో ఏర్పాటు చేసిన జనతా కీ అదాలత్ బహిరంగ సభలో మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన బీజేపీపై ధ్వజమెత్తారు. హర్యానా, జమ్మూ కశ్మీర్ ఎన్నికల్లో బీజేపీకి ఓటమి తప్పదని అన్నారు. బీజేపీ ప్రజావ్యతిరేక పార్టీ అని విమర్శించారు. డబుల్ ఇంజిన్ ప్రభుత్వాలు విఫలమయ్యాయని... డబుల్ ఇంజిన్ అంటే ద్రవ్యోల్బణం, అవినీతి అని వ్యాఖ్యానించారు. ఇక, ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు ముందు, దేశంలోని బీజేపీ కూటమి పాలిత 22 రాష్ట్రాల్లో ఉచిత విద్యుత్ హామీ నెరవేర్చితే, తాను బీజేపీ తరఫున ప్రచారం చేస్తానని కేజ్రీవాల్ స్పష్టంచేశారు. మరి తన డిమాండ్ నెరవేర్చేందుకు బీజేపీ సిద్ధంగా ఉందా? అని సవాల్ విసిరారు.

## సీఎం రేవంత్ రెడ్డికి ఈటల బహిరంగ లేఖ

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీజేపీ నేత, మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ బహిరంగ లేఖ రాశారు. తాను పేదల అభ్యున్నతే లక్ష్యంగా కొట్లాడిన వ్యక్తినని తెలిపారు. ఇప్పుడు ప్రభుత్వం చేపడుతున్న మూసీ ప్రక్షాళనకు అడ్డు తగలబోనని స్పష్టం చేశారు.అయితే, పట్టా ఇళ్లలో ఉంటున్న వారిని బఫర్ జోన్ పేరుతో అక్రమంగా నివాసం ఉంటున్నారని చిత్రీకరించడం దుర్మార్గమని పేర్కొన్నారు. పిడికెడు అక్రమ ఇళ్లను బూచిగా, రూ. కోట్ల విలువ చేసే ఇళ్లను కూలగొడుతున్నారని విమర్శించారు."మమ్మల్ని కాలకేయులతో పోల్చడం మీకు సంస్కారమేనా? మూసీ నది ప్రక్షాళనకు మీ కార్యాచరణ ప్రణాళిక ఏంటి? డీపీఆర్ సిద్ధంగా ఉందా? ఇళ్లు కోల్పోతున్న వారికి ప్రత్యామ్నాయం ఏమైనా చేస్తున్నారా? కోట్ల విలువైన ఇళ్లు కూలగొట్టి, డబుల్ బెడ్రూం ఇళ్లు ఇస్తామంటే ఎలా? ఎఫ్ టీఎల్, బఫర్ జోన్ నిర్ధారించకుండా ఎలా కూల్చివేస్తారు?" అంటూ ఈటల సూటిగా ప్రశ్నించారు.హైదరాబాద్ భవిష్యత్ ను, అభివృద్ధిని ప్రశ్నార్థకంగా మార్చుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

### సామాన్యుడికి ధర పుట్టిస్తున్న కూరగాయల ధరలు..

## ఏకంగా రూ.100కు చేరువలో..!!



**జమ్మలమడుగు/ శాసనసభ అక్టోబర్ 08 :** జమ్మలమడుగు నియోజకవర్గంలోని ప్రజల ఆవేదన ఏమనగా అకాల వర్షాల వలన మార్కెట్లో కూరగాయల ధరలు ఆకాశన్నంటుతున్నాయి.దీంతో పేద,మధ్య తరగతి ప్రజలపై పెను భారం పడుతోంది. వారి స్తోమతలో కూరగాయలు కొనలేని పరిస్థితి నెలకొంది.మరోవైపు నిత్యావసర వస్తువుల ధరలు సైతం విపరీతంగా పెరగడంతో పూట గడవని స్థితిలో ఉన్నారు.ఇప్పుడు కూరగాయాల ధరలు పెరగడంతో జనాలు ఒక్కసారిగా అవాక్కవుతున్నారు.కొందరైతే కూరగాయాల కొనేందుకు ధైర్యం రాక ఉట్టిచేతులతో ఇంటి దారి పడుతున్నారు. ధరలు ఎప్పుడు తగ్గుతాయా? అని ఆశగా ఎదురుచూస్తున్నారు.వర్షాల వలన దిగుబడి తగ్గడమే ఇందుకు కారణంగా తెలుస్తోంది. ఈ క్రమంలో కూరగాయాల ధరలు ఏకంగా రూ.100కు చేరువలో ఉన్నాయి. ఇప్పటికే టమోటా రూ.100 పలుకుతోంది. ఏపీ, తెలంగాణలో గత వారం ఉల్లి కేజీ రూ.60 ఉండగా.. ఇప్పుడు రూ.80కి చేరింది. టమోటా గతవారం కేజీ రూ.50 నుంచి60 మధ్యలో ఉండగా, కొన్ని ప్రాంతాల్లో రూ.100 పలుకుతుండగా.. మరికొన్ని ప్రాంతాల్లో రూ.80 నుంచి 90 మధ్య పలుకుతోంది. దసరా పండుగ నాటికి అన్ని కూరగాయాలు రూ.100 చేరువ కావొచ్చని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

## గండికోటకు కృష్ణా జలాలు



**జమ్మలమడుగు / శాసనసభ అక్టోబర్ 08 :** నంద్యాల జిల్లా అవుకు జలాశయం నుంచి గండికోట ప్రాజెక్టుకు 5 వేల క్యూసెక్కుల నీరు వస్తున్నట్లు జలవనరులశాఖ డీఈ ఉమామహేశ్వర్లు ఆదివారం తెలిపారు. గత నెల 27వ తేదీ అవుకుజలాశయం నుంచి గండికోటకు పంపుతున్న కృష్ణాజలాలను నిలిపి వేశారు. ప్రస్తుతం మళ్లీ పంపుతున్నారు. ప్రస్తుతం 24.9 టీఎంసీల నీరు నిల్వ ఉంది. గండికోట ఎత్తిపోతల పథకం నుంచి మూడు మోటార్ల ద్వారా ద్వారా 1500 క్యూసెక్కుల నీటిని సీబీఆర్ కు పంపుతున్నారు.




**జమ్మలమడుగు / శాసనసభ అక్టోబర్ 08 :** జమ్మలమడుగు మండలంలోని చిటిమిటి చింతల గ్రామంలోని సేవాలాల్ శ్రీ మారెమ్మ తల్లి గుడికి ఆదివారం కిసాన్ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సి. గోవర్ధన్ రెడ్డి రెండు లక్షల రూపాయలు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన కూటమి నాయకులతో కలసి గ్రామంలో పర్యటించి ఎన్నికల ప్రచారంలో గ్రామ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం దేవాలయానికి రెండు లక్షల రూపాయల విరాళం ఇచ్చినట్లు తెలిపారు. విరాలాన్ని గుడి కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రామస్వామి నాయక్, హనుమంత నాయక్, హరికృష్ణ నాయక్, రామదాసు నాయక్, వెంకటేష్ నాయక్, లాలా నాయక్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఒకరు వైడ్ బాల్.. మరొకరు నో బాల్: ఎమ్మెల్యే



**జమ్మమడుగు / శాసనసభ అక్టోబర్ 08 :** ఒక వైసీపీ నాయకుడు వైడ్ బాల్ అయితే మరొకరు నో బాల్ అని, తాను బ్యాట్ తీసుకుని మైదానంలో దిగితే గూగ్లి బాల్ను సైతం సిక్సర్కు తరలిస్తానని ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. వైసీపీ ఎమ్మెల్సీ రామ సుబ్బారెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిలను ఉద్దేశించి పరోక్షంగా మాట్లాడినట్లు తెలిస్తోంది. అత్యంత ప్రతిష్ఠ పేరు ఉన్న కడప పేరును తీసేసి భారతి రాజ్యాంగాన్ని నడిపారని విమర్శించారు.

## బాలాత్రిపుర సుందరిగా దర్శనమిచ్చిన వాసవాంబ



**జమ్మలమడుగు / శాసనసభ అక్టోబర్ 08 :** శరన్నవరాత్రుల్లో భాగంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం నందు అమ్మవారు ఆదివారం నాడు బాలాత్రిపుర సుందరిగా దర్శనమిచ్చారు. ఆదివారం ఉదయం నుంచి నిర్వాహకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు, వాసవీ హెూమం నిర్వహించారు. సాయంత్రం అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.

## రాజరాజేశ్వరి దేవి అలంకరణలో అంబా భవాని



**జమ్మలమడుగు / శాసనసభ అక్టోబర్ 08 :** జమ్మలమడుగు నగరంలోని దసరా ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా శ్రీ అంబా భవాని దేవాలయంలో ఆదివారం నాలుగవ రోజు శ్రీ రాజరాజేశ్వరి దేవి అలంకారంలో అమ్మవారు దేదీప్యమానంగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ కమిటీ వారు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అమ్మవారి దర్శనం కోసం వచ్చిన భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశారు.

## కాశ్మీర్‌లో బీజేపీకి ఒక్క సీటు కూడా రాదు..? అసలు తప్పు ఎక్కడ జరిగింది..?

ఇక్కడ జమ్మూ ప్రాంతంలో మాత్రం బీజేపీ ఘనంగా బలపడుతుందని సర్వేలు అంచనా వేస్తున్నాయి. జమ్మూలో ఉన్న 43 సీట్లలో బీజేపీ 27-31 స్థానాలు గెలుచుకుంటుందని చెబుతున్నాయి. ఇక కాశ్మీర్ లోయలోని 47 స్థానాల్లో మాత్రం బీజేపీ ఖతా తెరిచే పరిస్థితి కనిపించడం లేదు. మొత్తంగా ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు ఫరూఖ్ అబ్దుల్లా నేతృత్వంలోని ఎన్సీ-కాంగ్రెస్ కూటమికి మాత్రం గుడ్ న్యూస్‌గా చెప్పొచ్చు. ఇక్కడ కాంగ్రెస్ పెద్దగా బలపడకపోయినప్పటికీ, ఎన్సీ సొంత బలంపైనే ఆధారపడింది.అసలు ఎక్కడ తప్పు జరిగింది..?లోక్‌సభ ఎన్నికల్లో లోయలోని మూడు పార్లమెంట్ సెగ్మెంట్లకు బీజేపీ పోటీ కూడా చేయలేదు. ఇక్కడే బీజేపీకి సీన్ అర్థమైంది. నిజానికి ఆర్టికల్ 370 రద్దు కాశ్మీర్ ప్రజల అభివృద్ధికి ఆటంకం అని ఒప్పించడంలో బీజేపీ విఫలమైంది. తమకు ఉన్న హక్కును బీజేపీ తీసేసిందనే భావన లోయలోని ముస్లింలలో పేరుకుపోయింది. దీనికి తోడు ఆర్టికల్ 370 రద్దు సమయంలో చాలా రోజుల పాటు ఈ ప్రాంతంలో ఆంక్షలు విధించడం కూడా ప్రజల్లో కోపాన్ని నింపింది.దీనికి తోడు ఫరూఖ్ అబ్దుల్లా ఎన్సీ, మెహబూబా ముఫ్తీ పీడీపీ పార్టీలు ఆర్టికల్ 370 రద్దుని తమకు జరిగిన అన్యాయంగా చిత్రీకరించాయి. దీనిని బీజేపీ బలంగా కౌంటర్ చేయలేకపోయింది. తీవ్రవాదం, వేర్పాటువాదం, రాళ్లదాడులు తగ్గినప్పటికీ, ఇక్కడ ప్రజలు తమ మాట్లాడే హక్కును కోల్పోయామనే భావనని కలిగి ఉన్నారు. దీంతోనే లోయపై బీజేపీ పట్టు కోల్పోయింది. కాశ్మీర్ లోయలో పెద్ద ఎత్తున పెట్టుబడులు అక్కడి స్థానిక విద్యావంతులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాయని బీజేపీ హామీ ఇచ్చింది. దీంట్లో పెద్దగా పురోగతి లేకుండా పోయింది. ఏదైమైనా జమ్మూ కాశ్మీర్‌లో బీజేపీ బలమైన శక్తిగా ఎదిగినప్పటికీ, లోయలోని ఓటర్లను మాత్రం ఆకట్టుకోలేకపోయిందనే భావన ఎగ్జిట్ పోల్స్‌లో వ్యక్తమైంది.

## ట్రాఫిక్ నియమాలను పాటించకపోతే కఠిన చర్యలు

సి ఐ కె.మల్లికార్జున



**కంభం,/ శాసనసభ అక్టోబర్ 08 :** కంభం మండలం బైపాస్ రోడ్డులో గల వై జంక్షన్ దగ్గర ఆదివారం కంభం సి.ఐ స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా ద్విచక్ర వాహనాలకు సంబంధించిన ధృవపత్రాలు పరిశీలించి మరియు హెల్మెట్ లేకుండా వాహనం నడిపే వాహనదారుల పై అపరాధ రుసుము విధించి, రోడ్డు ప్రమాదాల గురించి,అవగాహన కల్పించి, ఇటువంటి తప్పులు మరలా జరిగినట్టు అయితే కఠిన చర్యలు తప్పవు అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## కడప నగరంలోని పలు క్లబ్ లపైన దాడులు నిర్వహించిన పోలీసులు




**కడప/శాసనసభ అక్టోబర్08:**నగరంలోని ఒక క్లబ్ లో పేకాట ఆడుతున్న 14మందిని అరెస్ట్ వీరి వద్ద నుంచి 9వేల8 వందల 400రూపాయలు స్వాధీనం...మరొక క్లబ్ లో 17మంది అరెస్ట్... వీరి వద్ద నుంచి 3వేల 9,40 రూపాయలు స్వాధీనం.పేకాట నిర్వహించకుండా క్లబ్ నిర్వాహకులు పోలీసులకు సహకరించాలి.ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చరలు తప్పవని హెచ్చరించిన డిఎస్పి రమాకాంత్.పాల్గొన్న సిఐలు రామకృష్ణ, వెంకటేశ్వర్లు, సీతారామి రెడ్డి.

## 4వ రోజు అన్నపూర్ణాదేవి అలంకరణ




**జమ్మలమడుగు / శాసనసభ అక్టోబర్ 08 :** జమ్మలమడుగు మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ కన్యతీర్థం క్షేత్రంలో వెలసిన శ్రీ బాల త్రిపుర సుందరీ దేవి ఆలయంలో దసరా శరన్నవరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా 4వ రోజు ఆదివారం అమ్మవారు అన్నపూర్ణాదేవి అలంకరణలో భక్తులకు దర్శనం కల్పించారు. ముందుగా అమ్మవారికి వివిధ రకాల పూజలు నిర్వహించారు.

## గజలక్ష్మి దేవి అలంకరణలో వాసవి అమ్మవారు




**జమ్మలమడుగు / శాసనసభ అక్టోబర్ 08 :** దసరా శరన్నవరాత్రుల భాగంగా పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో మూడో రోజు అమ్మవారిని గజలక్ష్మి దేవిగా అలంకరించారు. శనివారం ఉదయం నుంచి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని పెద్ద సంఖ్యలో భక్తులు దర్శనం చేసుకున్నారు. భక్తులు సందర్శనార్థం ఎలాంటి ఇబ్బందులకు రాకుండా అన్ని రకాల చర్యలు తీసుకున్నామని నిర్వాహకులు తెలిపారు.

## అవుకు నుంచి గండికోట జలాశయానికి నీరు విడుదల



**జమ్మలమడుగు / శాసనసభ అక్టోబర్ 08 :** అవుకు రిజర్వాయర్ నుంచి GNSS కాలువ ద్వారా గండికోట జలాశయంలోకి కృష్ణా జలాలు వదిలారు. జలాశయంలోకి 2,500 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతున్నట్లు శనివారం అధికారులు వెల్లడించారు. జలాశయంలో 24.87 నీరు నిల్వ ఉన్నట్లు అధికారులు తెలిపారు. జలాశయం నుంచి 1650 క్యూసెక్కుల నీరు దిగువకు వదులుతున్నట్లు జల వనరుల శాఖ డీఈ ఉమామహేశ్వర్లు పేర్కొన్నారు.

## దొనకొండలో తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకోవాలి....

### కవలకుంట్ల గోవింద ప్రసాద్ మాదిగ.



**దొనకొండ / శాసనసభ అక్టోబర్ 08 :** దొనకొండలో తాగు నీటి ఎద్దడి నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని దొనకొండ మండలంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించడానికి వచ్చినదర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి శ్రీమతి గొట్టిపాటి లక్ష్మి . మాజీ శాసనసభ్యులు పాపారావు తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ ల కునవ్యాంధ్ర మాదిగ చర్మకారులు డప్పు కళాకారుల పోరాట సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు కవలకుంట్ల గోవింద ప్రసాద్ మాదిగ ఆదివారము వినతి పత్రము అందజేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఎం ఎస్ ఎం ఈ పార్క్ ను అభివృద్ధి చేయాలని. మండలంలో ఉపాధి లేక యువత ఇబ్బందుల ఎదుర్కొంటున్నారని యువతకు ఉపాధి కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. మాదిగల అభివృద్ధి కోసం మండలంలో పారిశ్రామిక శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. అందుకు సానుకూలంగా స్పందించిన శ్రీమతి గొట్టిపాటి లక్ష్మి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు.ఉప ముఖ్యమంత్రి కొన్నిదల పవన్ కళ్యాణ్. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లి సమస్యలన్నిటిని పరిష్కారం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నవ్యాంధ్ర మాదిగ చర్మకారులు డప్పు కళాకారుల పోరాట సమితి కార్యకర్తలు మండల ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

## కంటి వైద్య శిబిరానికి అనూహ్య స్పందన




**దొనకొండ / శాసనసభ అక్టోబర్ 08 :** మన దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ఆధ్వర్యంలో ఆదివారం దొనకొండ లో నిర్వహించిన కంటి వైద్య శిబిరానికి అధిక స్పందన లభించింది.శంకర్ కంటి ఆసుపత్రి వారి సహకారంతో నిర్వహించిన ఈ శిబిరం ఉదయం 8 గంటలకు ప్రారంభమై సాయంత్రం మూడు గంటల వరకు సాగింది.దాదాపు 200 మంది రోగులు వైద్య పరీక్షలు చేయించుకున్నారు వీరిలో దాదాపు 60 మందికి కంటి ఆపరేషన్లు అవసరమని గుర్తించారు.అత్యవసరంగా 10 మందిని వెంటనే కంటి ఆపరేషన్లు నిర్వహిస్తున్నట్లు వైద్యులు తెలిపారు.మరో 50 మందిని వచ్చేవారం ఆపరేషన్లకు తీసుకెళ్తున్నట్లు వివరించారు. దొనకొండ,కురిచేడు మండలాల నుండి పెద్ద ఎత్తున ప్రజలు హాజరై కంటి పరీక్షలు చేయించుకున్నారు. శంకర్ కంటి ఆసుపత్రి వైద్యులు డాక్టర్ జాగృతి,డాక్టర్ వందన పరీక్షల నిర్వహించగా ఎగ్జిక్యూటివ్ నాగబాబు ఏర్పాట్లను పర్యవేక్షించారు.వీటితోపాటు మన తెలుగుదేశం,జనసేన,బిజెపి నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని శిబిరం జయప్రదం అయ్యేందుకు కృషి చేశారు.వచ్చిన రోగులకు వారితో పాటు వచ్చిన పెద్దలకు ప్రజలకు గొట్టిపాటి లక్ష్మీ డాక్టర్ కడియాల లలిత్ సాగర్ ఆధ్వర్యంలో భోజనం కూడా ఏర్పాటు చేయడం జరిగింది.తొలిసారి దొనకొండలో నిర్వహించిన కంటి వైద్య శిబిరం ప్రారంభం మాత్రమేనని కొనసాగింపుగా ప్రతి మండలంలో ప్రతి నెల నిర్వహించడం జరుగుతుందని ప్రజలు కంటి వైద్య శిబిరాలను వినియోగించుకోవాలని డాక్టర్ లక్ష్మీ కోరారు ప్రతి ఇంట్లో వెలుగులు నింపేందుకు లేదా మధ్యతరగతి ప్రజానీకానికి ఉచిత కంటి వైద్య శిబిరాలు ఉపయోగపడతాయని డా, గొట్టిపాటి లక్ష్మీ అభిప్రాయపడ్డారు.

## ఇరు వర్గాల మధ్య ఘర్షణ

**ఎర్రగుంట్ల / శాసనసభ అక్టోబర్ 08 :** ఎర్రగుంట్ల మండల పరిధిలో గల హనుమఘత్తి గ్రామంలో శనివారం అర్ధరాత్రి టీడీపీ,వైసిపి కార్యకర్తల మధ్య తీవ్ర ఘర్షణ చోటు చేసుకుంది ఈ ఘర్షణలో వెంకట రాముడు అనే వక్తికి తలకు తీవ్ర గాయాలు కాగా ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.పాత కక్షల వల్లే ఈ ఘర్షణ చోటు చేసుకున్నట్లు స్థానికులు తెలిపారు.సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు



## జనసేవ టీం సభ్యుల ప్రోత్సాహంతో నిరుపేద విద్యార్థికి చేయూత.



**పెద్దతిప్ప సముద్రం / శాసనసభ అక్టోబర్ 08 :** పిటియం మండలంలోని మద్దయ్య గారి పల్లి గ్రామానికి చెందిన నిరుపేద విద్యార్థి కు జనసేన టీం సభ్యులు మేమున్నాం అని భరోసనిస్తూ అండగా నిలిచారు. జనసేవ టీం సభ్యుల వారి ప్రోత్సాహంతో ఒక నిరుపేద విద్యార్థి ఏ వెంకటేష్ అతని తండ్రి సుబ్బరాయుడు(సింగిల్ పేరెంట్ )తో ఆర్థికంగా ఆదుకున్నారు. జనసేవ టీం సభ్యులు అందరూ కలిసి తనకి ఒక సంవత్సరపు కళాశాల ఫీజు రూ 23,500 రూపాయల ఆర్థిక సాయం చేయడం జరిగింది. అలాగే ప్రతి సంవత్సరము అతని కళాశాల ఫీజును జన సేవా టీం సభ్యులు చెల్లిస్తున్నారని అలాగే అతని రెండు సంవత్సరాలు జనసేవ టీం సభ్యులు ఒకరు జాబ్ ఆఫర్ కూడా చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేవ టీం సభ్యులు గణేష్, గిరీష్ శ్రీకాంత్ ప్రతాప్ రాజశేఖర్ బాలాజీ, హరీష్ లు పాల్గొన్నారు. అనంతరం జన సేవా టీం సభ్యులందరికీతో పాటు బెంగళూరు పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ కి ప్రత్యేక వారు ధన్యవాదములు తెలియజేశారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల





**గిద్దలూరు / శాసనసభ అక్టోబర్ 08 :** గిద్దలూరు పట్టణంలోని విట్టా సుబ్బరత్నం కళ్యాణం మండపంలో శ్రీ వివేకానంద ఇంటర్మీడియట్ మరియు డిగ్రీ కళాశాలకు చెందిన 1983-85-88 బ్యాచ్ ల విద్యార్థులు నిర్వహించిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి కి మేళాతాళాలతో ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా వేదిక పై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.సాంస్కృతిక కార్యక్రమాలతో విద్యార్థులు అలరించారు.అనంతరం ఎమ్మెల్యే అశోక్ రెడ్డి మాట్లాడుతూ జీవితంలో మనం ఏ స్థాయిలో ఉన్న, మన చిన్నతనాన్ని గుర్తు చేసేది స్నేహమేనని, అలనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకొంటూ ప్రతి యేటా ఆత్మీయ కలయిక ద్వారా చిన్ననాటి మిత్రులందరం ఒక చోట వేదికగా కలుసుకోవటం చాలా ఆనందంగా ఉందని, ఈ కార్యక్రమాన్ని నిర్వహించే మిత్రులకు అభినందనలు తెలియచేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న అశోక్ రెడ్డి మిత్ర బృందం పూలమాల శాలువా వేసి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో వివేకానంద జూనియర్ మరియు డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సికింద్రాబాద్,వాస్కోడ,గామా రైలును జెండా ఊపి ప్రారంభించిన కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి

### - పాల్గొన్న రైల్వే జిఎం అరుణ్ కుమార్ జైన్,కొంతం దీపికా నరేష్.





**సికింద్రాబాద్/కంటోన్మెంట్ / శాసనసభ అక్టోబర్ 08 :** సికింద్రాబాద్ దక్షిణ మధ్య రైల్వే ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి సికింద్రాబాద్-వాస్కోడ, గామా బై వీక్లీ ఎక్స్ప్రెస్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి కేంద్ర బొగ్గు,గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి,రాజ్యసభ సభ్యుడు ఎం.అనిల్ కుమార్ యాదవ్,స్థానిక డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపికా నరేష్,దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్,సికింద్రాబాద్ డీజీఎం భరతేష్ కుమార్ జైన్,ఇతర సీనియర్ రైల్వే అధికారులు హాజరయ్యారు. అనంతరం వాస్కోడ,గామా ప్రారంభోత్సవ ఎక్స్ప్రెస్ ను సికింద్రాబాద్ స్టేషన్ నుండి జెండా ఊపి ప్రారంభించినారు..ఈ సందర్భంగా జి. కిషన్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తరపున నవరాత్రుల కానుకగా..సికింద్రాబాద్ నుంచి గోవాకు వెళ్తున్న ఈ బై-వీక్లీ రైలును ప్రారంభించుకుంటున్న సందర్భంగా అందరికి శుభాకాంక్షలు.గత కొన్నేళ్లుగా రైల్వేలకు సంబంధించి అనేక మౌలిక సదుపాయాల కల్పనకు తెలంగాణ సాక్ష్యంగా నిలుస్తోందన్నారు.తెలంగాణ రాజధాని నుంచి గోవాకు ప్రత్యేక రైలు నడపాలన్న డిమాండ్ చాలా కాలంగా ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు సికింద్రాబాద్ నుంచి వాస్కోడ గామాకు వారానికి 2 రోజుల పాటు ప్రత్యేక ఎక్స్ప్రెస్ రైలును ప్రవేశపెడుతున్నట్లు తెలిపారు.ఈ రైలు తెలంగాణలోని ప్రధాన నగరాలైన హైదరాబాద్,షాద్నగర్, జడ్చర్ల, మహబూబ్నగర్,గద్వాల్ ,ఆంధ్రప్రదేశ్లోని ముఖ్యమైన ప్రాంతాలైన కర్నూలు,ధోన్, గుంతకల్లు ప్రజలకు గోవా మార్గంలో సౌకర్యం కల్పిస్తుందని ఆయన పేర్కొన్నారు.గోవాతో పాటు, బళ్లారి, హోస్పేట్, హుబ్బాలి, ధార్వాడ్,లోండా మొదలైన కర్ణాటకలోని ప్రధాన నగరాలకు వెళ్లాలనుకునే ప్రజలకు కూడా ఈ రైలు సేవలు అందిస్తుంది..ఈ కార్యక్రమానికి బిజెపి నాయకులు, కార్యకర్తలు,రైల్వే సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

## శ్రీ లలితా త్రిపుర సుందరి దేవి అలంకరణలో



**బద్వేలు / శాసనసభ అక్టోబర్ 08 :** దసరా ఉత్సవాలలో భాగంగా శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి అలంకరణలో సిద్ధమ్మ తల్లి పేరంటాలు భక్తులకు దర్శనమిచ్చారు. ఆదివారం తెల్లవారుజాము నుంచి అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. బద్వేలు నెల్లూరు ప్రధాన రహదారిలో వెలసిన మహిమాన్విత శ్రీ సిద్ధమ్మ తల్లి ఆలయంలో దసరా ఉత్సవాలు నాల్గవ రోజు అంగరంగ వైభవంగా జరిగాయి.ఆలయ నిర్వాహకులు సోమేసల సిద్దేశ్వర ప్రసాద్, ధర్మపత్ని రాగసుధ ఆధ్వర్యంలో నవరాత్రుల కార్యక్రమాలు జరిగే విషయం తెలిసిందే. ఇందులో భాగంగా ఆదివారం తెల్లవారుజాము నుంచి శ్రీ సిద్ధమ్మ తల్లికి ప్రత్యేక అలంకారాన్ని చేశారు. అలంకరణలో ఉన్న అమ్మవారిని పరిసర గ్రామాలకు చెందిన భక్తులు కన్నుల పండుగగా దర్శించుకున్నారు. భక్తుల కొంగు బంగార మై ఉన్న ఈ సిద్ధమ్మ తల్లికి ప్రతిరోజు అధిక శాతం భక్తులు మొక్కులు చెల్లించుకుంటూ ఉంటారు.ఈ ఏడాది దసరా ఉత్సవాలను ఆలయ నిర్వాహకులు ఘనంగా నిర్వహిస్తున్నారు. దసరా ఉత్సవ కార్యక్రమ నిర్వహణ పట్ల భక్తులు ఆనందోత్సాహాలను వ్యక్తం చేస్తున్నారు. హాజరైన భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## ఎర్ర జెండా పేదలక అండ
## సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర





**బద్వేలు / శాసనసభ అక్టోబర్ 08 :** ఎర్రజెండా పేదలకు సంపూర్ణ అండ అని సిపిఐ జిల్లా కార్యదర్శి గారి చంద్ర అన్నారు.బద్వేలు పట్టణంలోని చాకలి ఐలమ్మ కాలనీ లో రజక వృత్తిదారుల సంఘం నాయకుడు పొంగూరు నాగరాజు ఆధ్వర్యంలో ఆదివారం సభను ఏర్పాటు చేసి సుమారు 100 కుటుంబాలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుండి సిపిఐ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా సభను ఉద్దేశించి సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ పేద బడుగు బలహీన వర్గాలకు.దళితులుకు ఎర్రజెండా ఎల్లప్పుడూ అండగా నిలబడి రక్షణ కల్పిస్తుందని ఆయన తెలిపారు. భూస్వామ్య పెత్తందారులకు వ్యతిరేకంగా పోరాడిన చరిత్ర నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సాగిన ఉద్యమంలో సిపిఐ పార్టీ పాత్ర అమోఘం అని ఆయన వివరించారు. నిరాశ్రయులు. దళితులు. ఎస్సీ. ఎస్టీ. బీసీ. ముస్లిం. మైనార్టీ. వర్గాలకు చెందిన పేదలు అణగారిన కులాలు కు చెందిన ప్రజలు సిపిఐ పార్టీలో చేరి రక్షణ పొందాలని ఆయన పిలుపునిచ్చారు, సభ అనంతరం వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వడ్డమాను వీరశేఖర్. సిపిఐ బద్వేల్ పట్టణ కార్యదర్శి పి. బాలు. ఏఐటియుసి ఏరియా కార్యదర్శి పి.వి. రమణ. డి.హెచ్. పి.ఎస్. జిల్లా నాయకులు పడిగే వెంకటరమణ. గోపవరం మండల కార్యదర్శి పెంచలయ్య. ఓబులమ్మ. తదితరులు పాల్గొన్నారు.

## మిరప పొలాలను పరిశీలిస్తున్న కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖబృందం



**మార్కాపురం / శాసనసభ అక్టోబర్ 08 :** నేడు మండలంలోని తిప్పాయపాలెం రైతుసేవా కేంద్రం నందు ఉద్యానవన శాఖ అధికారి రమేష్ అధ్యక్షతన కేంద్ర వ్యవసాయ బృందంచే ప్రస్తుతం సాగులో ఉన్న మిరప పంటల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీమ్ డైరెక్టర్ సన్నీ శేఖర్ ఆనంద్ గారు మిరప సాగులో రైతులు ఆచరిస్తున్న సస్యరక్షణ చర్యల గురించి, మరియు మిరప పంటలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను గురించి తెలుసుకున్నారు. ఆయన ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ రైతులకోసం కేంద్ర ప్రభుత్వం పురుగు మరియు తెగుళు నివారణకు సంబంధించి న్.పి.స్.స్. అనే యాప్ రొపొందించిందని తెలియజేసారు. ఈ యాప్ ద్వారా రైతులు ఫోటో తీయడం ద్వారా, తమ పొలాల యందు వచ్చే పురుగులు, తెగుళ్లను గుర్తించి, వెంటనే దాని నివారణకు గల సూచనలు యాప్ లోనే చూపిస్తుందని, తదనుగుణంగా పరుగు, తెగులు మందులు వాడవచ్చునని తెలిపారు.ఈ కార్యక్రమంలో కేంద్ర బృందం సంయుక్త, మేఘన మరియు ఆర్.యస్.కె సిబ్బంది శివశంకర్ నాయక్ మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## త్రిముఖ దుర్గాదేవి ఆలయము నందు లలిత త్రిపుర సుందరి దేవి అలంకరణ...




**బ్రహ్మంగారిమఠం / శాసనసభ అక్టోబర్ 08 :** మండలంలోని గంగిరెడ్డి పల్లె సమీపంలో వెలసిన త్రిముఖ దుర్గాదేవి మహమ్మాయి అమ్మవారి ఆలయంలో దసరా మహెూత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి అని పీఠాధిపతులు పోలు అంకిరెడ్డి స్వాములవారు భక్తులకు పిలుపునిచ్చారు. దసరా మహెూత్స వాల సందర్భంగా తొమ్మిది రోజులపాటు త్రిముఖ దుర్గాదేవి అమ్మవారు వివిధ రూపాలలో భక్తులకు దర్శనమిస్తారు. ఈరోజు నాలుగో రోజు అమ్మవారు శ్రీ లలిత త్రిపుర సుందరి దేవి అలంకరణ. కావున భక్తాదులు అమ్మవారిని దర్శించి తీర్థ ప్రసాదములు అందుకొని అమ్మవారి కృపకు పాత్రులు అవుదురని కోరారు. అలాగే ప్రతిరోజు దుర్గాదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు, హెూమాలు, అభిషేకాలు, కుంకుమార్చన అటువంటి కార్యక్రమాలు జరుపబడును. అమ్మవారిని దర్శించుకోవడానికి వచ్చిన భక్తులకు అన్న ప్రసాదములు అందజేయ బడునని పీఠాధిపతులు అంకిరెడ్డి స్వాములవారు తెలిపారు.

## దసరా ఉత్సవాలకు ఆహ్వానం



**పోరుమామిళ్ల, / శాసనసభ అక్టోబర్ 08 :** పట్టణంలో జరుగుతున్న దసరా శరన్నవరాత్రి మహెూత్సవాలకు ఎంఎల్సీ గోవిందరెడ్డిని, నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త కరెంటు రమణారెడ్డిని కుటుంబ సమేతంగా పాల్గొనాలని పోరుమామిళ్ల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు విశ్వనాధుల ప్రసాద్ శ్రేష్టి, ఉపాధ్యక్షులు తులసి సుధాకర్ శ్రేష్టి, ప్రధాన కార్యదర్శి అదాల వెంకట సుబ్రమణ్యం శ్రేష్టిలు ఆహ్వాన పత్రాన్ని అందజేయడం జరిగినది.

## పెద్ద చెరువు తూములకు మరమ్మత్తులు చేయండి.



**పోరుమామిళ్ల, / శాసనసభ అక్టోబర్ 08 :** పోరుమామిళ్ల పెద్ద చెరువుకు ఏర్పడిన లీకేజీని అరికట్టి శిథిలా వస్థకు చేరుకోబోతున్న తూములకు మరమ్మత్తులు చేయాలని, సకాలంలో రైతులకు సాగునీటిని అందించి ఆదుకోవాలని సీపీఐ ఏరియా సహాయ కార్య దర్శి పిడుగు మస్తాన్, సిపిఐ మండల కార్యదర్శి రవికుమార్, కార్యవర్గ సభ్యులు కేశవ, సఫా, చెన్నయ్య లు డిమాండ్ చేశారు. తక్షణమే చర్యలు చేపట్టకపోతే ప్రత్యక్ష ఆందోళనలు చేసి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. బ్రహ్మ సాగర్ నుండి పోరుమామిళ్ల చెరువుకు నీళ్లు అందించి రైతులను ఆదుకోవాలని కోరారు.

## సిద్ధవటం ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో 8 మద్యం దుకాణాలు..



**సిద్ధవటం / శాసనసభ అక్టోబర్ 08 :** సిద్ధవటం ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో 8 మద్యం దుకాణాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు సిద్ధవటం ప్రొహిబిషన్ ఎక్సైజ్ CI రాజశేఖర్ తెలిపారు. సిద్ధవటం మండలంలో 5 దుకాణాలకు ఒంటిమిట్ట మండలంలో 2 దుకాణాలకు అట్లూరు మండలంలో 1 మద్యం దుకాణం కి దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఒక వ్యక్తి ఎన్ని మద్యం షాపులకైనా లేదా ఒక్క షాపు కైనా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు . ఈనెల 9 వ తారీఖున సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తులను స్వీకరిస్తారు. 11వ తేదీన కడప జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ కార్యాలయం నందు లాటరీ పద్ధతి ద్వారా ఎంపిక ఉంటుందని CI రాజశేఖర్ తెలియజేశారు.

శాసనసభ
బుధవారం 09 అక్టోబర్ - 2024

## ఎమ్మార్వో విధులను అడ్డుకున్న వారిపై కేసులు నమోదు



శాసనసభ / కాశీబుగ్గ : కాశీబుగ్గ ప్రాంతంలోని ఎనుమాముల పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎస్సార్ నగర్ లో బతుకమ్మ ఉత్సవాలకు ఏర్పాటు కోసం ప్రభుత్వ భూమి ఉందని అట్టి భూమి స్థల పరిశీలనకు వరంగల్ మండల తాహసిల్దార్ మమ్మద్ ఇక్బాల్ వారి సిబ్బందితో బతుకమ్మ స్థల పరిశీలనకు వెళ్లగా ఎస్సార్ నగర్ కి చెందిన కేతిరి రాజశేఖర్ , కేతిరి లావణ్య అక్కడి ప్రజలను మహిళలను రెచ్చగొట్టి అధికారులు ఇండ్లు కూల్చి వేస్తున్నారని తప్పుడు సమాచారం ఇచ్చి వారందరిని తీసుకుని వచ్చి ప్రభుత్వ అధికారులను అడ్డుకొని వారిపై దాడికి ప్రయత్నించినారని వరంగల్ తహసిల్దార్ మహమ్మద్ ఇక్బాల్ ఏనుమాముల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా వారిపై కేసులు నమోదు చేయడం జరిగింది. ఎవరైనా సరే ప్రభుత్వ అధికారుల విధులకు ఆటంకం కలిగించినట్టయితే వారిపై చట్ట ప్రకారం చర్య తీసుకుంటామని ఏనుమాముల ఇన్స్పెక్టర్ ఏ రాఘవేందర్ తెలిపారు.

## బాల్ బ్యాడ్మింటన్ పోటీలలో ప్రతిభ చాటిన -శ్రావణి



శాసనసభ / భీమారం : 69వ తెలంగాణ రాష్ట్ర అండర్ 19 బాల్ బ్యాట్మెంటన్ పోటీలు కామారెడ్డి జిల్లాలో నిర్వహించబడ్డాయి. ఈ పోటీలలో జాగృతి మహిళా డిగ్రీ కళాశాల భీమారం హనుమకొండ కు చెందిన పోలు శ్రావణి బాలికల విభాగంలో మూడో స్థానంలో నిలిచి పథకాన్ని సాధించింది . ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ హెల్డి మహేందర్ , డైరెక్టర్ హెల్డి రవీందర్, డి శ్రీనివాస్ రెడ్డి ,ఏ సునీల్. ప్రిన్సిపాల్ ఎల్ ఉమాపతిరావు ఫిజికల్ డైరెక్టర్ శ్రీధర్ల కుమారస్వామి అధ్యాపకలు ఏ.చిరంజీవి, హెచ్. శ్రీకాంత్, సి. నరేష్ , జి.వీరాచారి,పి.నరేష్ ఈ క్రీడాకారినికి అభినందనలు తెలిపారు.

## ఎమ్మెస్పీ.. ఆ తర్వాత బోనస్! సన్న ధాన్యానికి గంటల్లోనే చెల్లింపులు

### ధాన్యం సేకరణ విధివిధానాలపై మంత్రివర్గ ఉపసంఘం



శాసనసభ / హైదరాబాద్ సన్నధాన్యంపై క్వింటాకు రూ.500 బోనస్ ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం.. ఆ మొత్తాన్ని రైతుల ఖాతాల్లో ఎలా జమ చేయాలన్న అంశంపై ఓ నిర్ణయానికి వచ్చింది. రాష్ట్ర పౌరసరఫరాల కార్పొరేషన్ద్వారా కనీస మద్దతు ధర (రూ. 2,300 - రూ. 2,320)ను రైతుల ఖాతాల్లో జమచేయాలని, ఆ తర్వాత కొన్ని గంటల వ్యవధిలో రాష్ట్ర పౌరసరఫరాలశాఖ నుంచి క్వింటాకు రూ.500 చొప్పున బోనస్ జమచేయాలని నిర్ణయించారు. ఈ మేరకు వేర్వేరు సాఫ్ట్‌వేర్ విధానాలను రూపొందించారు. తొలుత కార్పొరేషన్ చెల్లింపులు చేసిన తర్వాత ఆ మేరకు ఇచ్చిన క్లియరెన్స్‌తో డిపార్ట్‌మెంట్ బోనస్ చెల్లింపులు చేస్తుంది.తద్వారా సన్నధాన్యం అమ్మిన రైతులకు క్వింటాకు బోన్‌సతో కలిపి రూ. 2,800 నుంచి రూ.2,820 చొప్పున జమచేయనున్నా రు. ఉదాహరణకు.. ఓ రైతు 25 క్వింటాళ్ల ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలో విక్రయిస్తే.. మద్దతు ధర క్వింటాకు రూ.2,300 చొప్పున రూ.57,500 కార్పొరేషన్.. రైతు ఖాతాలో వేస్తుంది. అనంతరం పౌరసరఫరాల శాఖ నుంచి క్వింటాకు రూ.500 చొప్పున రూ.12,500 బోనస్ సదరు రైతు ఖాతాలో జమవుతుంది. కాగా, ధాన్యం సేకరణపై విధివిధానాలను అధ్యయనం చేసేందుకు రాష్ట్ర ప్రభు త్వం మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటుచేసింది. నలుగురు మంత్రులతో సబ్‌కమిటీ వేస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి మంగళవారం ఉత్తర్వులు జారీచేశారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, తుమ్మల నాగేశ్వరరావులను ఉపసంఘంలో సభ్యులుగా వేశారు. సబ్ కమిటీ సభ్యులు అధ్యయనం చేసే అంశాల్లో... రైస్‌మిల్లర నుంచి బ్యాంకు గ్యారెంటీ తీసుకోవటం, గోదాములను అద్దెకు తీసుకోవటం, రైస్‌మిల్లర్లకు మిల్లింగ్ చార్జీలు, ధాన్యం నిల్వ తరుగు సమస్యలతోపాటు ఇతర అంశాలపై అధ్యయనం చేయనున్నారు. రాష్ట్ర ప్రభు త్వ ప్రిన్సిపల్ కార్యదర్శి, పౌరసరఫరాలశాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్ ఈ సబ్‌కమిటీకి కన్వీనర్‌గా వ్యవహరించనున్నారు.

## ఐదేళ్ల కుమారుడికి ఉరేసి తల్లి సూసైడ్.. తృటిలో తప్పించుకున్న మరో కుమారుడు



శాసనసభ /యాదాద్రి భువనగిరి : యాదాద్రి భువనగిరి జిల్లాలో దారుణం చోటు చేసుకుంది. ఐదేళ్ల కుమారుడికి ఉరేసిన తల్లి.. ఆపై తాను కూడా ఆత్మహత్యకు పాల్పడింది. భూదాన్ పోచంపల్లి మండలం పెద్ద రావులపల్లిలో ఈ విషాదకర ఘటన చోటు చేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన జడల రాజు అదే గ్రామానికి చెందిన జడల సోనిని 12 ఏళ్ల క్రితం ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. ఈ దంపతులకు ఇద్దరు కుమారులు. రాజు పెళ్లిళ్లు, ఇతర శుభకార్యాలలో డెకరేషన్ చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. సోమవారం (అక్టోబర్ 7) సాయంత్రం రాజు పని నిమిత్తం బయటకు వెళ్లాడు. రాజు తల్లిదండ్రులు చిన్నరావులపల్లి శుభకార్యం ఉండటంతో బంధువుల ఇంటికి వెళ్లారు.

## నిజాయితీ చాటుకున్న కండక్టర్ సాంబయ్య



శాసనసభ /పరకాల : పరకాల డిపో ఆర్టీసీ కండక్టర్ గా పనిచేస్తున్న కోడపాక సాంబయ్య అనే బస్ కండక్టర్ తన నిజాయితీని నిరూపించుకున్నాడు. పరకాల పట్టణ డిపోకు చెందిన బస్సు కండక్టర్ తన బస్సులో నాగరం గ్రామానికి చెందిన బిల్లా రాజేశ్వరి మొగుళ్ళపల్లి జమ్మికుంట బస్సు పరకాలలో ఎక్కి నాగారం గ్రామంలో తన పిల్లలతో దిగి తన బ్యాగును మర్చిపోవడం జరిగింది. కండక్టర్ బస్సు లో ఉన్న బ్యాగును గమనించి పరకాల డిపో మేనేజర్ కు సమాచారం ఇచ్చి బాధితులకు తమ బ్యాగును అప్పచెప్పి తన నిజాయితీని చాటుకున్నారు. ఆ బ్యాగులో 30 వేల నగదు, మూడు తులాల బంగారం, 20 తులాల వెండి తో పాటు ఒక మొబైల్ ఫోన్ ఉందని నిజాయితీగా వ్యవహరించిన బస్ కండక్టర్ సాంబయ్యను డిపో మేనేజర్ అభినందించారు

## తెలంగాణ ప్రజా ఫ్రంట్ ఆవిర్భావ సదస్సును విజయవంతం చేయండి



శాసనసభ / జనగామ : రేపు జరగబోయే తెలంగాణ ప్రజా ఫ్రంట్ 15వ ఆవిర్భావ సదస్సును విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యమకారుడు ఇప్ప పృథ్వి రెడ్డి పిలుపునిచ్చాడు. అక్టోబర్ 9, 2010 న గద్దర్ అధ్యక్షతన ఏర్పడిన తెలంగాణ ప్రజా ఫ్రంట్ మిలిటెంట్ పోరాటాల ద్వారానే తెలంగాణ సాధ్యమవుతుందనే ఆలోచనతో తెలంగాణ ఉద్యమంలో, ఏర్పాటులో కీలక పాత్ర పోషించిందని అయన అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ప్రజాస్వామిక తెలంగాణ కోసం మాట్లాడుతున్న ఫ్రంట్ పైన కెసిఆర్ తీవ్ర నిర్బంధం ప్రయోగించి అనేకమంది కార్యకర్తలు, నాయకులను కేసులు, జైళ్ల పాలు చేసాడని అన్నాడు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ అప్రజాస్వామిక విధానాల వల్లే ఓటమి పాలయిందని ఇప్పటికీ అహంకారపూరిత మాటలు తగ్గలేదని విమర్శించారు. రేపటి ఆవిర్భావ సదస్సులో ప్రొఫెసర్ హరగోపాల్, ప్రొఫెసర్ కాసీం, పౌరహక్కుల సంఘం నేత గడ్డం లక్ష్మణ్, ప్రజాస్వామిక రచయిత్రుల సంఘం నుండి కాత్యాయనీ విద్మహే, వీక్షణం ఎడిటర్ వేణుగోపాల్ వివిధ అంశాల పైన ప్రసంగిస్తారని, సభను విజయవంతం చేయాలని అయన కోరాడు.

## మహిళలపై జరుగుతున్న దాడులను ఖండించండి




శాసనసభ /హనుమకొండ : గుజరాత్ రాష్ట్రంలో జరిగిన మైనర్ బాలిక పై జరిగిన లైంగిక దాడిని ఖండిస్తూ అంబేద్కర్ విగ్రహం వద్ద (కెవిపిస్) కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు.ఈ సందర్భంగా కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్ మాట్లాడుతూ..... గత పది సంవత్సరాలుగా మహిళలపై అత్యాచారాలు దాడులు మైనర్ బాలికలపై లైంగిక దాడులు వేధింపులు నిరంతరం జరుగుతూనే ఉన్నాయి ఇప్పటికీ 2019 నుండి 2024 కాలం వరకు 2 లక్షల 44 వేల పైచిలుకు అత్యాచారాలు అయితేనేమి లైంగిక వేధింపులకు పాల్పడ్డ సంఘటనలు ఎఫ్ఐఆర్ఐ ఉన్న పరిస్థితి కనబడుతుంది అయినా కూడా మహిళలకు ఎప్పుడు ఎక్కడ ఏమి జరుగుతుందో రక్షణ లేని పరిస్థితులు అనునిత్యం కనబడుతూనే ఉన్నాయి వీటన్నింటికీ కారణం దేశ రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలే నిదర్శనమని ఆయన అన్నారు. ప్రతి సంఘటన తర్వాత నిర్భయ, దిశ ,అనే పేర్లతో చట్టాలు ఎన్ని వచ్చినా వాటిని సరి అయిన రాజ్యాంగబద్ధమైన చర్యలు లేకపోవడం అమలు కాకపోవడం ఈ యొక్క అత్యాచారాలకి నిదర్శనమని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా నాయకులు కారు ఉపేందర్ గడమల్ల విజయ శీలం శ్రీనివాస్ గుర్రం రాజు దాసరి నరేష్ యుగేందర్ రజిని శివ తది తరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ నగర్ లో బతుకమ్మ రోడ్డుకు మరమ్మత్తులు



శాసనసభ / కాశీబుగ్గ : గ్రేటర్ వరంగల్ పరిధిలోని కాశీబుగ్గ ప్రాంతంలోని 14వ డివిజన్ ఏనుమాముల ఎన్టీఆర్ నగర్ గ్రామంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు ఆదేశాల అనుసారంగా డివిజన్ కార్పొరేటర్ తూర్పాటి సులోచన సారయ్య ,14వ డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్ మాజీ సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ అడుప మహేష్.స్పందించి ఎన్టీఆర్ నగర్ బతుకమ్మ రోడ్డుకు జెసిబి ద్వారా రోడ్డు మరమత్తులు ఎన్టీఆర్ నగర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈర్ల రాజేందర్ ఆధ్వర్యంలో రోడ్డు మరమ్మత్తులు చేయించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వంలో బతుకమ్మ వేడుకలు తోటి ఆడపడుచులకు సంతోషంగా లేదని వాపోయారు కాంగ్రెస్ ప్రభుత్వంలో బతుకమ్మ పండగ సందర్భంగా ఆడపడుచులకు ప్రత్యేకంగా గుర్తింపునిచ్చింది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ నగర్ గ్రామ అభివృద్ధి కమిటీ కొత్తపెల్లి యాదగిరి. పల్లెపాటి రమేష్. యూత్ అధ్యక్షుడు కస్తూరి భరత్ పాల్గొన్నారు

## కుల గణనకు సర్కారు కసరత్తులు



శాసనసభ / హైదరాబాద్: ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కుల గణన చేపట్టడానికి కాంగ్రెస్ సర్కారు కసరత్తులు చేస్తోంది.ఈ మేరకు కుల గణనపై షెడ్యూల్ ఖరారు చేయడానికి రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నేతృత్వంలో సచివాలయంలో మంగళవారం కీలక సమావేశం జరిగింది. బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్, కమిషన్ సభ్యులు, బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, సీఎం ప్రధాన సలహాదారు వేం నరేందర్ రెడ్డితో పాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు ఈ భేటీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కర్ణాటక, బిహార్, ఆంధ్రప్రదేశ్‌లో చేసిన కుల గణనపై చర్చించారు.కర్ణాటకలో బీసీ కమిషన్ చేసిన సర్వే, బిహార్‌లో జీఏడీ ద్వారా చేసిన సర్వే, ఆంధ్రప్రదేశ్‌లో పంచాయతీ రాజ్ ద్వారా సర్వే చేసిన అంశాలపై మాట్లాడారు. ఈ మూడు రాష్ట్రాల్లో అనుసరించిన పద్ధతులను పరిశీలించి, అందులో ఉత్తమ విధానాన్ని రాష్ట్రంలో అమలు చేయాలని నిర్ణయించారు. ఈ కుల గణన సర్వే నివేదిక ఎస్సీ వర్గీకరణకు సైతం ఉపయోగపడుతుందనే అంశమూ చర్చకు వచ్చింది. నివేదిక పారదర్శకంగా ఉండటానికి కుల గణనను జీఏడీ లేదా పంచాయతీ రాజ్, రెవెన్యూ శాఖ ద్వారా చేయించే విషయంపై రెండు మూడు రోజుల్లో సీనియర్ మంత్రులతో సమావేశం ఏర్పాటు చేసి నిర్ణయం తీసుకోవాలని అనుకున్నారు. కుల గణనను సీనియర్ ఐఏఎస్ అధికారి నేతృత్వంలోని కమిటీ పర్యవేక్షించేలా చూడాలని అభిప్రాయపడ్డారు. కులగణన చేపడితే నెల రోజుల్లో పూర్తి చేయాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశంలో పంచాయతీ రాజ్ సెక్రటరీ లోకేశ్ కుమార్, కమిషనర్ అనితా రామచంద్రన్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ లో ఘనంగా బతుకమ్మ సంబురాలు












శాసనసభ /హనుమకొండ ప్రతినిధి : తెలంగాణలో గొప్ప విశిష్టమైన పండుగ బతుకమ్మ పండుగ అని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు.హనుమకొండ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో బతుకమ్మ సంబరాలను మంగళవారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు.హనుమకొండ జిల్లా టీఎన్జీవోస్, టీజీఓస్, ట్రెస్సా సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలలో రెవెన్యూ, వైద్య ఆరోగ్యశాఖ, ఐసిడిఎస్, పౌరసరఫరాలు, పంచాయతీ రాజ్, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ, తదితర శాఖల మహిళా ఉద్యోగులు, తీరొక్క పూలతో పేర్చిన భారీ బతుకమ్మలతో కలెక్టరేట్ ప్రాంగణానికి చేరుకున్నారు. బతుకమ్మల చుట్టూ మహిళా ఉద్యోగులు చేరి బతుకమ్మ పాటలకు కోలాటం వేస్తూ నృత్యాలతో సందడి చేశారు. తెలంగాణ సాంస్కృతిక కళాకారులు బతుకమ్మ పాటలను ఆలపించి ఉత్సాహాన్ని రెట్టింపు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరైన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ బతుకమ్మ పండుగకు ఎన్నో తరాల చరిత్ర ఉందన్నారు. తెలంగాణలో బతుకమ్మ పుట్టిందని, కాకతీయ, శాతవాహనుల శాసనాల్లో బతుకమ్మ చరిత్ర ఉందన్నారు. శతాబ్దాలు మారిన తరాలు మారిన బతుకమ్మ మనతోనే ఉందన్నారు. బతుకమ్మ పండుగను చెరువుల పండుగ కూడా చెప్పుకోవచ్చని అన్నారు. తన చిన్నప్పుడు బతుకమ్మ పండుగ జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. తొమ్మిది రోజులపాటు వాడవాడల్లో బతుకమ్మ ఉత్సవాలను ఆనందోత్సాహాలతో ఘనంగా నిర్వహించుకుంటున్నారని పేర్కొన్నారు. వరంగల్ పశ్చిమ శాసనసభ సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ బతుకమ్మ పండుగకు యావత్తు రాష్ట్రంలోనే వరంగల్ కు ఒక ప్రత్యేక స్థానం ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బతుకమ్మ, దసరా, దీపావళి ప్రధాన పండుగలు అని పేర్కొన్నారు. మన సాంప్రదాయాన్ని భవిష్యత్తు తరాలకు అందించేలా ముందుకు తీసుకెళ్లాలన్నారు. జిల్లాను అభివృద్ధి, సంక్షేమంలో కలెక్టర్, కమిషనర్లు ముందుకు తీసుకెళ్తున్నారని పేర్కొన్నారు. మహిళా ఉద్యోగులకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ తెలంగాణ అంటేనే బతుకమ్మ అని, బతుకమ్మ పండుగకు ప్రపంచ ఖ్యాతి లభించిందన్నారు. మహిళా ఉద్యోగులకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ జిల్లా కలెక్టరేట్లో టీఎన్జీవోస్,టిజివోస్, ట్రెస్సా ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బతుకమ్మ సంబరాలు నిర్వహించడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. బతుకమ్మ వేడుకలను నిర్వహించడం పట్ల ఆయా సంఘాల నాయకులకు అభినందనలు తెలియజేశారు. సమావేశం అనంతరం ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కెఆర్ నాగరాజు, తదితరులకు జ్ఞాపికలను అందించి శాలువాలతో సన్మానించారు. వివిధ ప్రభుత్వ శాఖల మహిళా ఉద్యోగులు తీసుకొచ్చిన బతుకమ్మలను ఎంపీ, ఎమ్మెల్యేలు, కలెక్టర్ తిలకించారు. మహిళ ఉద్యోగులతో కలిసి బతుకమ్మ ఆడారు. పలు శాఖల మహిళా ఉద్యోగులు తయారుచేసిన బతుకమ్మలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఉత్తమంగా నిలిచిన బతుకమ్మలకు బహుమతులను ప్రధానం చేశారు.టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజేందర్ సభాధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జెడ్పి సీఈవో విద్యాలత, డిఆర్డిఓ నాగ పద్మజ, స్థానిక కార్పొరేటర్ ఏనుగుల మానస, టీజీవో రాష్ట్ర ఉపాధ్యక్షుడు జగన్మోహన్ రావు, ట్రెస్సా జిల్లా అధ్యక్షుడు భాస్కర్, టీఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి సోమయ్య, నాలుగు తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు దాస్య నాయక్, మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

# సమాజాన్ని మార్చడంలో సినిమాలదీ కీలక పాత్రే!





జాతీయ పురస్కారాల ప్రదానోత్సవ వేడుకలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముదాదాసాహెబ్ ఫాల్కే అవార్డును స్వీకరించిన మిథున్ చక్రవర్తి "భాష, ప్రాంతంతో సంబంధం లేకుండా సినిమాల్ని రూపొందిస్తోంది భారతీయ సినీరంగం.ఇది ప్రపంచంలోనే అతిపెద్ద చిత్రపరిశ్రమ మాత్రమే కాదు.. కళారంగంలోనే ఎంతో వైవిధ్యమైనది" అన్నారు భారత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము. మంగళవారం దిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో జరిగిన 70వ జాతీయ చలన చిత్ర అవార్డుల ప్రదానోత్సవ వేడుకలో విజేతలకు పురస్కారాలు అందించారు ముర్ము. ఇందులో భాగంగా భారతీయ చలన చిత్రపరిశ్రమలో అత్యంత ప్రతిష్మాత్మక 'దాదాసాహెబ్ ఫాల్కే' అవార్డుతో నటుడు మిథున్ చక్రవర్తిని సత్కరించారు రాష్ట్రపతి.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. "ఈ రోజు దాదాపు 85మంది పురస్కారాల్ని అందుకున్నారు. అందులో మహిళలు కేవలం 15మంది మాత్రమే ఉన్నారు. చిత్రపరిశ్రమలో మహిళల్ని ప్రోత్సహించేలా భవిష్యత్తులో మరిన్ని చిత్రాలు తీయడానికి దర్శకనిర్మాతలు ప్రయత్నిస్తారని ఆశిస్తున్నాను. సమాజాన్ని మార్చడంలో సోషల్ మీడియాతో పాటు సినిమా కూడా కీలకమైన పాత్ర పోషిస్తుంది" అని అన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్, సహాయ మంత్రి డా.ఎల్.మురుగన్‌తో పాటు అవార్డుల జ్యూరీ బృందం పాల్గొంది.ఈ అవార్డుల ప్రదానోత్సవ వేడుకలో 'కాంతార' చిత్రంతో అందరి దృష్టిని ఆకర్షించిన కన్నడ కథానాయకుడు రిషబ్ శెట్టి ఉత్తమ నటుడిగా పురస్కారాన్ని అందుకున్నారు. ఉత్తమ నటిగా నిత్యామేనన్ (తిరుచిత్రాంబళం), మానసీ పరేఖ్ (కచ్ ఎక్స్‌ప్రెస్) అవార్డుల్ని సొంతం చేసుకున్నారు. ఉత్తమ చిత్రంగా 'ఆట్టమ్' (మలయాళం), ఉత్తమ దర్శకుడిగా సూరజ్ బర్జాత్యా (ఊంచాయీ) పురస్కారాల్ని గెలుచుకున్నారు.ఉత్తమ ప్రాంతీయ చిత్రంగా నిలిచిన 'కార్తికేయ 2'కు గానూ దర్శకుడు చందూ మొండేటి, నిర్మాత అభిషేక్ అగర్వాల్, మరోవైపు తమిళంలో 'పొన్నియిన్ సెల్వన్ 1'కు దర్శకుడు మణిరత్నం పురస్కారాన్ని అందుకున్నారు. ఉత్తమ సంగీతం (బ్రహ్మాస్త్ర)కు ప్రీతమ్, ఉత్తమ నేపథ్య సంగీతం (పొన్నియిన్ సెల్వన్ 1)గానూ ఏఆర్ రెహమాన్‌కు అవార్డుల్ని ప్రదానం చేశారు. ఉత్తమ కొరియోగ్రాఫర్‌గా సతీశ్ కృష్ణన్(తిరుచిత్రాంబళం) పురస్కారాన్ని అందుకున్నారు.దాదా సాహెబ్ ఫాల్కే పురస్కారాన్ని స్వీకరించాక మిథున్ చక్రవర్తి స్పందిస్తూ.. "ఈ ప్రతిష్మాత్మక అవార్డును తీసుకున్నందుకు నాకు గర్వంగా ఉంది. నా జీవితంలో ఏదీ నాకు అంత సులువుగా రాలేదు. ఎంతో కష్టపడ్డాను. ఇప్పుడు ఈ అవార్డు పొందాకా ఆ మాటను మర్చిపోయాను. నేను ఈ రోజు ఈ స్థాయిలో ఉన్నానంటే అందుకు కారణం మీ ఆశీసులే అని నమ్ముతాను. మనదేశంలో ప్రతిభావంతులు చాలా మంది ఉన్నారు. నేను వారికి చెప్పాలనుకునేది ఒక్కటే.. మీ దగ్గర లేనిది డబ్బు మాత్రమే.. అందుకోసం మీ ఆశయాలను ఎప్పుడూ వదులుకోకండి. కలలు కనండి వాటిని నెరవేర్చుకోవడం కోసం శ్రమించండి" అని అన్నారు.

## విడాకులు రద్దు చేసుకోనున్న ధనుష్, ఐశ్వర్య..? ఆధారాలతో సహా అడ్డంగా దొరికిపోయారుగా!



ఇండియా వైడ్ గా మంచి పాపులారిటీ, క్రేజ్ సంపాదించున్న జంటలలో ఒకటి ధనుష్, ఐశ్వర్య జంట. వీళ్లిద్దరి ప్రేమాయణం 2003 వ సంవత్సరం లో మొదలైంది.అప్పట్లో ధనుష్ హీరోగా 'కాదల్ కొందేన్' అనే చిత్రం విడుదలై పెద్ద హిట్ అయ్యింది. ఈ సినిమాని థియేటర్ లో చూసిన ఐశ్వర్య ధనుష్ పై మనసు పడింది. ఈ సినిమాని చూసిన మరుసటి రోజే రోజాపూలతో ధనుష్ కి ఒక బొకేని పంపి శుభాకాంక్షలు తెలియచేసింది. అలా మొదలైన వీళ్లిద్దరి మధ్య పరిచయం, కొన్ని రోజులకు ప్రేమగా మారింది. ధనుష్ ని ప్రేమిస్తున్న విషయం తండ్రి సూపర్ స్టార్ రజనీకాంత్ కి తెలియచేయగా, ఆయన సంతోషం గా వీళ్లిద్దరి పెళ్లిని 2004 వ సంవత్సరం, నవంబర్ 14 వ తేదీన జరిపించాడు. అలా మొదలైన వీళ్లిద్దరి దాంపత్య జీవితం 2022 వ సంవత్సరం వరకు సజావుగా సాగింది.కానీ ఆ తర్వాత వీళ్లిద్దరి మధ్య ఏర్పడిన కొన్ని విబేధాల కారణంగా పరస్పర అంగీకారంతో విడాకులకు దరఖాస్తు చేసారు. వీళ్లిద్దరికీ ఇద్దరు కొడుకులు కూడా ఉన్నారు. దాదాపుగా 2 దశాబ్దాలు దాంపత్య జీవితం కొనసాగించి విడాకులు తీసుకోవాలని వీళ్లకు ఎలా అనిపించింది అంటూ సోషల్ మీడియా లో నెటిజెన్స్ పెద్ద ఎత్తిన చర్చలు జరిపారు. అయితే ఇప్పుడు వీళ్లిద్దరు మళ్ళీ కలిసిపోయే ఆలోచనలో ఉన్నట్టుగా కోలీవుడ్ వర్గాల్లో ఒక వార్త ఈమధ్య బాగా ప్రచారం అవుతుంది. పూర్తి వివరాల్లోకి వెళ్తే వీళ్లిద్దరి విడాకుల కేసు కి సంబంధించిన పిటీషన్ కి నోటీసులు ఏప్రిల్ లోనే అందించింది హై కోర్టు. అక్టోబర్ 7 వ తారీఖున ధనుష్, ఐశ్వర్య విచారణకు కోర్టుకి హాజరు కావాలి. కానీ వీళ్లిద్దరు కోర్టుకు హాజరు కాకపోవడం గమనార్హం. దీంతో ఇప్పుడు ఈ కేసు అక్టోబర్ 19 వ తేదికి వాయిదా పడింది. వీళ్లిద్దరు అలా కోర్టు విచారణకు దుమ్మా కొట్టడానికి పలు కారణాలు ఉన్నాయని కోలీవుడ్ వర్గాల్లో చర్చలు నడుస్తున్నాయి. సూపర్ స్టార్ రజనీకాంత్ వీళ్ళిద్దరినీ మళ్ళీ కలిపెందుకు ప్రయత్నాలు చేస్తున్నాడట.ఇద్దరి మధ్య వచ్చిన సమస్య విడాకులు తీసుకునేంత పెద్దది కాదు, దయచేసి సర్ధుకుపోండి అంటూ సూచించాడట. అప్పటి నుండి ఇద్దరు ఆలోచనలో పడ్డారని, అందుకే వీళ్ళు అక్టోబర్ 7 న కోర్టుకు హాజరు కాలేదని అంటున్నారు. మరి వీళ్ళు రజినీకాంత్ మాటలకు గౌరవం ఇచ్చి కలిసిపోతారా, లేదా ఎవరి దారి వారిదే అని విడిపోతారు అనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారిన అంశం. ఇక ధనుష్ సినిమాల విషయానికి వస్తే, రీసెంట్ గానే ఈయన రాయన్ అనే చిత్రం తో సూపర్ హిట్ అందుకున్న సంగతి తెలిసిందే. ఈ చిత్రానికి ఆయన దర్శకత్వం కూడా వచించాడు. ఈ చిత్రం తర్వాత ఆయన తెలుగు లో శేఖర్ కమ్ముల దర్శకత్వం లో 'కుభేరా' అనే చిత్రం చేస్తున్నాడు, ఇందులో అక్కినేని నాగార్జున కూడా ఒక కీలక పాత్ర పోషిస్తున్నాడు.

## రానా దగ్గుబాటిపై సమంత ప్రశంసలు..అందుకోసమేనా ?



రానా దగ్గుబాటిపై సమంత ప్రశంసలు..అందుకోసమేనా ? హైదరాబాద్‌లో జరిగిన 'జిగ్రా' అనే ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో టాలీవుడ్‌లో నటి సమంత హాజరైయారు.మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యల తర్వాత సామ్ తొలిసారి కనిపించారు. హీరో రానా దగ్గుబాటిపై సమంత ప్రశంసలు కురిపించారు. రానా..మా అన్నాయ్య అందరికీ ఆయలాంటి అన్నయ్య ఉండాలి.. పెళ్లి చేసుకున్నారు కాబట్టి అందరు బ్రదర్ అనొచ్చు ఇక అంటూ సామ్ చమత్కరించారు. తెలుగు వారి ప్రేమ వల్లే ఎదిగాను. నాకు జిగ్రాస్ అంటే నా అభిమానులే.." అని చెప్పుకొచ్చింది.దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ మాట్లాడుతు..సమంత ముంబైలోనే కాకుండా.. హైదరాబాద్ కూడా అప్పుడప్పుడు రావాలని కోరుకుంటున్నాను. మీరు హైదరాబాద్‌లో లేరని, మీరు చేయడం లేదని మేం మీకు స్టోరీలు రాయడం లేదు. మీరు నటిస్తానంటే మేం రాస్తాం. 'అత్తారింటికి దారేది' లాగా సమంత కోసం 'హైదరాబాద్‌కు దారేది' అని అనాలేమో. అందరూ సమంత హైదరాబాద్ రావాలని ట్రెండ్ చేయాలి. ఆమె మళ్లీ తెలుగు సినిమాలలో కంబ్యాక్ ఇవ్వాలని కోరుతున్నాను" అన్నారు. త్రివిక్రమ్ ఇలా మాట్లాడుతుంటే.. హాజరైన వారంతా తమ క్లాప్స్‌తో సమంతకు తమ వినతిని తెలియజేశారు.

# సంయుక్త మీనన్ ప్రయోగం

భీమ్లానాయక్, బింబిసార వంటి చిత్రాలతో తెలుగు ప్రేక్షకులకు చేరువైంది మలయాళీ సుందరి సంయుక్త మీనన్. ప్రస్తుతం ఈ భామ తెలుగులో వరుస సినిమాలతో బిజీగా ఉంది.తాజా సమాచారం ప్రకారం సంయుక్త మీనన్ ప్రయోగాత్మక కథాంశంతో రూపొందించనున్న లేడీ ఓరియెంటెడ్ సినిమా చేయబోతున్నట్లు తెలిపింది. యోగేష్ దర్శకుడిగా పరిచయమయ్యే ఈ చిత్రాన్ని రాజేష్ దండా నిర్మించనున్నారని సమాచారం. కథలోని కొత్తదనం నచ్చడంతో సంయుక్త మీనన్ ఈ సినిమాకు వెంటనే ఓకే చెప్పిందని, భారీ బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని తెరకెక్కించబోతున్నారని తెలిసింది. త్వరలో ఈ చిత్రం సెట్స్‌మీదకు వెళ్లనుందని చెబుతున్నారు. ప్రస్తుతం ఈ భామ తెలుగులో రెండు చిత్రాల్లో నటిస్తున్నది.

## స్టార్ హీరోయిన్ కి 24 లక్షల వజ్రాల హారం అందించిన పవన్ కళ్యాణ్.. ఆమె ఎవరో చూస్తే ఆశ్చర్యపోతారు!




పాన్ ఇండియన్ హీరోలు ఇండస్ట్రీ లో ఎంతమంది అయినా ఉండొచ్చు. కానీ రెండు తెలుగు రాష్ట్రాల్లో మాత్రం పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఫ్యాన్ ఫాలోయింగ్ ని ఢీ కొట్టే మరో స్టార్ హీరో లేరు అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు.హిట్టు, ఫ్లాప్ తో సంబంధం లేకుండా తదుపరి చిత్రానికి రికార్డు స్థాయి ప్రీ రిలీజ్ బిజినెస్ పెట్టడం, కళ్ళు చెదిరే రేంజ్ లో ఓపెనింగ్స్ పెట్టడం పవన్ కళ్యాణ్ కి చాలా మామూలే. అభిమానులు ఆయనను ఒక దేవుడి లాగా కొలుస్తారు. 2019 తర్వాత కష్ట సమయంలో పవన్ కళ్యాణ్ ని వదలకుండా రెట్టింపు అభిమానంతో ఆయన కోసం బలంగా నిలబడ్డారు, కష్టపడి తిరిగారు, చివరికి గెలిపించుకొని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి ఉప ముఖ్యమంత్రిని చేసుకున్నారు. ఇప్పుడు ఆయన ఏ స్థాయిలో తన బాధ్యతలను చేపడుతూ ముందుకు దూసుకుపోతున్నాడో మన కళ్లారా చూస్తూనే ఉన్నాం.ఇదంతా పక్కన పెడితే పవన్ కళ్యాణ్ ఒక స్టార్ హీరోయిన్ కోసం 24 లక్షల రూపాయిలు విలువ చేసే వజ్రాల హారం ని బహుమతిగా ఇచ్చాడట. ఇది ఇప్పుడు సోషల్ మీడియా లో హాట్ టాపిక్ గా మారింది. కానీ ఆయన ఆ బహుమతి ఇచ్చింది నిజ జీవితం లో కాదు. 'హరి హర వీరమల్లు' చిత్రంలో..ఈ సినిమాలో ఆయన బందిపోటు దొంగగా కనిపించబోతున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం మంగళగిరి లో ఈ సినిమాకి సంబంధించిన షూటింగ్ శరవేగంగా సాగుతుంది. ఈ చిత్రంలో కోహినూర్ వజ్రాన్ని దొంగలించే సన్నివేశం వేరే లెవెల్ లో ఉంటుందని టాక్. ఇందులో పవన్ కళ్యాణ్ ఒక సన్నివేశం లో హీరోయిన్ కోసం 24 లక్షల రూపాయిలు విలువ చేసే వజ్రాల హారాన్ని దొంగతనం చేసి బహుమతిగా ఇస్తాడట. ఆరోజుల్లో 24 లక్షలు అంటే, ఇప్పటి లెక్కల్లో కొన్ని కోట్ల రూపాయిలు ఉంటుంది. సినిమాలో వీళ్లిద్దరి మధ్య వచ్చే లవ్ ట్రాక్ కూడా చాలా ఆసక్తికరంగా ఉంటుందట. పవన్ కళ్యాణ్ రీ ఎంట్రీ తర్వాత లవ్ ట్రాక్ ఉన్న సన్నివేశాలు చాలా తక్కువ చేసాడు. వకీల్ సాబ్ ఫ్లాష్ బ్యాక్ లో చిన్న లవ్ ట్రాక్ పెట్టినప్పటికీ అనుకున్న స్థాయిలో ఆ సన్నివేశం ప్రభావం చూపించలేకపోయింది. కానీ 'హరి హర వీరమల్లు' చిత్రంలో మాత్రం లవ్ ట్రాక్ చాలా బాగా వచ్చిందని ఇండస్ట్రీ వర్గాల్లో వినిపిస్తున్న వార్త. ఇది ఇలా ఉండగా సెప్టెంబర్ 23 వ తారీఖు నుండి 30 వ తారీఖు వరకు విరామం లేకుండా షూటింగ్ చేసిన పవన్ కళ్యాణ్, అక్టోబర్ 11 వ తేదీ నుండి మళ్ళీ షూటింగ్ ని తిరిగి ప్రారంభించబోతున్నారట, అక్టోబర్ 23 కి షూటింగ్ మొత్తం పూర్తి చేసుకోబోతుంది.



## ముగిసిన అజహరుద్దీన్ ఈడీ విచారణ.. సుమారు 10గంటలు ప్రశ్నించిన అధికారులు



హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) మాజీ అధ్యక్షుడు, కాంగ్రెస్ మాజీ ఎంపీ మహమ్మద్ అజహరుద్దీన్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) విచారణ ముగిసింది.దాదాపు 10గంటల పాటు ఆయన్ను ఈడీ అధికారులు విచారించారు. హెచ్‌సీఏలో రూ.3.8 కోట్ల మేర అక్రమాలపై ఆయన్ను ప్రశ్నించినట్లు సమాచారం. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. " హెచ్‌సీఏ కేసులో ఈడీ విచారణకు పిలిచింది. ఈడీ అధికారులకు సహకరించాను. నాపై పెట్టిన కేసులన్నీ అక్రమ కేసులే. కుట్రపూరితంగా నాపైఅక్రమ కేసులు పెట్టారు" అని తెలిపారు.హెచ్‌సీఏలో జరిగిన ఆర్థిక అవకతవకల వ్యవహారంలో ఇటీవల ఈడీ ఆయనకు నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియానికి సంబంధించి జనరేటర్లు, అగ్నిమాపక వాహనాలు, ఇతర సామగ్రి కొనుగోళ్లకు సంబంధించి అవకతవకలు జరిగినట్లు ఆరోపణలున్నాయి. ఈ నేపథ్యంలో అజహర్‌కు ఈడీ నోటీసులు ఇచ్చి విచారణకు రావాలని ఆదేశించగా.. మంగళవారం హైదరాబాద్‌లోని ఆ సంస్థ కార్యాలయానికి వెళ్లారు.

## ఐపీఎల్ రిటెన్షన్... మనసులో మాట బయటపెట్టిన నితీశ్ రాణా




ఐపీఎల్ 2025 సీజన్‌కు ముందు మెగా వేలం జరగనున్న విషయం తెలిసిందే. ఒక్కో ఫ్రాంఛైజీ ఆరుగురు ఆటగాళ్లను అట్టిపెట్టుకోవడానికి ఐపీఎల్ పాలకవర్గం అనుమతించింది.ఇందులో ఒక రైట్ టు మ్యాచ్ (ఆర్‌టీఎం) కలిసి ఉంటుంది. ఈ నేపథ్యంలో గత సీజన్‌లో ఛాంపియన్‌గా నిలిచిన కోల్‌కతా నైట్‌రైడర్స్ ఎవరెవరిని రిటైన్ చేసుకుంటాయనేది ఆసక్తిగా మారింది. ఈ క్రమంలోనే ఆ జట్టు ఆటగాడు నితీశ్ రాణా తన మనసులో మాట బయటపెట్టాడు. తనను కేకేఆర్ అట్టిపెట్టుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశాడు. నితీశ్ రాణా 2018 నుంచి కోల్‌కతాకు ఆడుతున్నాడు. 2024లో రెండు మ్యాచ్‌లే ఆడిన అతడు.. మిగతా అన్ని సీజన్లలో 300కుపైగా పరుగులు సాధించాడు."గత ఏడు సంవత్సరాలుగా జట్టు సక్సెస్ కోసం నా వంతు కృషిచేస్తున్నా. నన్ను రిటైన్ చేయాలా వద్దా అనేది నా చేతుల్లో లేదు. కేకేఆర్ మేనేజ్‌మెంట్ ఈ నిర్ణయం తీసుకుంటుంది. ఇప్పటివరకు ఫ్రాంఛైజీ నుంచి ఎలాంటి ఫోన్‌కాల్స్ రాలేదు. నేను ప్రతి సంవత్సరం పరుగులు చేశాను. వారు (కేకేఆర్) నన్ను విలువైన ఆటగాడిగా భావిస్తే రిటైన్ చేసుకుంటారు. నాకు కోల్‌కతా తరఫున ఆడాలని ఉంది" అని నితీశ్ రాణా పేర్కొన్నాడు. శ్రేయస్ అయ్యర్ గైర్హాజరీలో 2023 సీజన్‌లో నితీశ్ రాణా కేకేఆర్ కెప్టెన్‌గా వ్యవహరించాడు. గాయం కారణంగా 2024లో రెండు మ్యాచ్‌లే ఆడి 42 పరుగులు చేశాడు. ఓవరాల్‌గా ఐపీఎల్‌లో 107 మ్యాచ్‌లు ఆడిన నితీశ్.. 2,636 రన్స్ చేశాడు. ఫ్రాంఛైజీలు అక్టోబర్ 31లోపు తాము రిటైన్ చేసుకునే ఆటగాళ్ల జాబితాను బీసీసీఐకి సమర్పించాలి. మెగా వేలం నవంబర్‌లో నిర్వహించే అవకాశముంది.

## అందుకే మయాంక్ 150-160 కి.మీ.వేగంతో బౌలింగ్ చేయలేదు: భారత మాజీ క్రికెటర్



ఐపీఎల్ నిలకడగా 150 కి.మీ. కంటే వేగంతో బౌలింగ్ చేసి అందరి దృష్టిని ఆకర్షించాడు మయాంక్ యాదవ్ దిల్లీకి చెందిన ఈ యువ బౌలర్ బంగ్లాదేశ్‌తో టీ20 సిరీస్‌కు ఎంపికైన సంగతి తెలిసిందే.ఆదివారం జరిగిన తొలి టీ20లో అతడు భారత జట్టు తరఫున అరంగేట్రం చేశాడు. ఈ మ్యాచ్‌లో అతడు మంచి ప్రదర్శన చేశాడు. తొలి ఓవర్ మెయిడిన్ వేసిన మయాంక్.. తర్వాతి ఓవర్‌లో వికెట్ పడగొట్టాడు. అయితే, ఈ మ్యాచ్‌లో అతడు 135 - 150 కి.మీ. వేగంతో బౌలింగ్ చేశాడు. మయాంక్ బౌలింగ్ వేగం తగ్గడానికి గల కారణాన్ని భారత మాజీ క్రికెటర్ ఆకాశ్ చోప్రా వెల్లడించాడు."మయాంక్ యాదవ్ తన మొదటి ఓవర్ మెయిడిన్ చేశాడు. అతను నాలుగు నెలలుగా క్రికెట్‌కు దూరంగా ఉన్నాడు. గాయం నుంచి కోలుకుని పునరాగమనం చేస్తున్నాడు. మయాంక్ కొంత ఆందోళనగా ఉన్నాడు. కానీ, అతని ఆరంభం అదిరింది. లైన్ అండ్ లెగ్త్‌లో బౌలింగ్ చేయడానికి ప్రయత్నించాడు. మళ్లీ గాయపడతాననే భయంతో 150-160 కి.మీ. వేగాన్ని అందుకోవడానికి ప్రయత్నించలేదు. 'నేను గాయం నుంచి కోలుకుని ఆడుతున్నా. కాబట్టి మళ్లీ గాయపడొద్దు' అని భావనతో జాగ్రత్తగా బౌలింగ్ చేశాడు. కానీ, మయాంక్ యాదవ్ మంచి బౌలర్. ఇంకా నాణ్యమైన బౌలర్‌గా ఎదగడానికి కొంత సమయం పడుతుంది' అని ఆకాశ్ చోప్రా వివరించాడు.2024 ఐపీఎల్‌లో లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ తరఫున ఆడిన మయాంక్ యాదవ్ బుల్లెట్ లాంటి బంతులు విసిరాడు. నాలుగు మ్యాచ్‌లే ఆడినా ఎంతో ప్రభావాన్ని చూపించాడు. నిలకడగా 150 కిలోమీటర్ల వేగంతో బంతులేస్తూ ఔరా అనిపించిన అతడు.. ఏడు వికెట్లు పడగొట్టాడు. ఇందులో బెయిర్‌స్టో, మ్యాక్స్‌వెల్ వికెట్లు కూడా ఉన్నాయి. గాయం కారణంగా మయాంక్ చాలా త్వరగా టోర్నీని వీడాడు. గాయం నుంచి కోలుకున్న అతడు.. తొలి టీ20లో బంగ్లా బ్యాటర్లను తన పేస్‌తో హడలెత్తించాడు.

PMR Publication,Thurkayamjal 4-136/12, 9100900918